Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

## విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా “సత్యమేవ జయతే” తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

సంపుటి : 01 సంచిక : 28 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, శనివారం 25-01-2025 పేజీలు : 12 వెల : 2/-

# దావోస్‌లో తెలంగాణ ధమాకా..




## - పెట్టుబడుల సాధనలో రేవంత్ సర్కార్ రికార్డ్..!

**దావోస్‌లో పెట్టుబడులను ఆకర్షించడంలో సూపర్ సక్సెస్ అయింది తెలంగాణ ప్రభుత్వం. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్.. పెట్టుబడులకి ఉన్న అవకాశాలను వివరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం ప్రపంచ స్థాయి కంపెనీలను ఆకట్టుకుంది. దీంతో అంతకుమించి అనేలా పెట్టుబడులొచ్చాయి. వేలాది ఉద్యోగాలు పెరనున్నాయి. దావోస్ లో తెలంగాణ ధమాకా.. పెట్టుబడుల సాధనలో రేవంత్ సర్కార్ రికార్డ్..!**

పెట్టుబడులే లక్ష్యంగా దావోస్‌లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పాల్గొన్న సీఎం రేవంత్ బృందం.. అనుకున్న దానికంటే ఎక్కువగా పెట్టుబడులను ఆకర్షించింది. తెలంగాణకు రికార్డు స్థాయి పెట్టుబడులు తీసుకురావడం లో సీఎం రేవంత్ టీమ్ సక్సెస్ అయ్యింది. ఈ సదస్సులో ఏకంగా లక్షా 78 వేల 950 కోట్ల రూపాయలకుపైగా పెట్టుబడులు సాధించింది. కొత్త ఒప్పందాలతో 49 వేల 500మందికి ఉద్యోగాలు రానున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పెట్టుబడుల సాధనలో ఇదే అతి పెద్ద రికార్డు. ఈ సదస్సులో పదికిపైగా సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. గత ఏడాదితో పోలిస్తే మూడింతలు మించి పెట్టుబడులు ఆకర్షించింది రేవంత్ సర్కార్.దావోస్ పర్యటనలో అమెజాన్‌తో భారీ ఒప్పందం కుదుర్చుకుంది రేవంత్ సర్కార్. హైదరాబాద్‌లో ఏకంగా 60,000వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అమెజాన్ కంపెనీ అంగీకరించింది. డేటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబు అమెజాన్ వెబ్ సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైఖేల్ పుంకేతో భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో ఇన్ఫోసిస్ భారీ విస్తరణ దిశగా నిర్ణయం తీసుకుంది. పోచారంలో ఉన్న ఇన్ఫోసిస్ క్యాంపస్‌లోఅదనంగా 17 వేల ఉద్యోగాలు కల్పించేందుకు ఇన్ఫోసిస్ ప్రణాళిక సిద్ధం చేసింది. ఒప్పందంలో భాగంగా ఫస్ట్ ఫేజ్‌లో ఇన్ఫోసిస్ సంస్థ 750 కోట్ల పెట్టుబడితో కొత్త ఐటీ భవనాల నిర్మాణం సాగుతుంది. టిల్మాన్ గ్లోబల్ హెల్డింగ్స్‌తో రూ.15 వేల కోట్ల పెట్టుబడికి సంబంధించి ఎంవోయూ కుదుర్చుకుంది. సన్ పెట్రోకెమికల్స్, కంట్రోల ఎస్, జేఎస్‌డబ్ల్యూ కంపెనీలు రాష్ట్రంలో కీలక ప్రాజెక్టులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. సన్ పెట్రో కెమికల్స్ రాష్ట్రంలో 45,500 కోట్లు, కంట్రోల్ ఎస్ కంపెనీ 10వేల కోట్లు, జేఎస్‌డబ్ల్యూ కంపెనీ రాష్ట్రంలో 800 కోట్లు, స్కై రూట్ కంపెనీ 500 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూ కుదుర్చుకున్నాయి. వీటితో పాటు హెచ్‌సీఎల్, యూనీలివర్, విప్రో కంపెనీల విస్తరణ ఒప్పందాలతో భారీగా ఉద్యోగ అవకాశాలు పెరగనున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సరళతర పారిశ్రామిక విధానంతో పాటు ఇటీవల ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ ప్రపంచ పారిశ్రామికవేత్తలను దృష్టిని ఆకర్షించింది. దేశ విదేశాలకు చెందిన పేరొందిన 16 ప్రముఖ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఐటీ, ఏఐ, ఇంధన రంగాల్లో అంచనాలకు మించినట్లుగా భారీ పెట్టుబడులను సాధించింది. దావోస్ లో వరుసగా మూడు రోజుల పాటు ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం రూ.1.64 లక్షల కోట్ల పెట్టుబడులతో పాటు రాష్ట్రంలో 47,550 మంది యువతకు ఉద్యోగాలు లభించనున్నాయి.



## ట్రంప్‌కు మొట్టికాయ్ - బర్త్ రైట్ రద్దు ఆర్డర్‌కు కోర్టు బ్రేక్

**వాషింగ్టన్ డి సి:** అమెరికా అధ్యక్షుడికి విశేష అధికారాలు ఉంటాయి. వాటిని ఉపయోగించుకొని.. ఒక్కోసారి సంచలన నిర్ణయాలు తీసుకుంటారు. ఐతే.. ఇండియాలో లాగానే.. అమెరికాలో కూడా న్యాయవ్యవస్థ బలంగా ఉంటుంది.పాలకులు విపరీత నిర్ణయాలు తీసుకుంటే.. కొన్ని సందర్భాల్లో కోర్టులు బ్రేక్ వెయ్యగలవు. ఇప్పుడు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విషయంలో అదే జరిగింది.

అమెరికాకు వలస వచ్చిన వారికి అమెరికాలో పిల్లలు పుడితే.. వారికి పుట్టుకతోనే అమెరికా పౌరసత్వం వచ్చే హక్కును రద్దు చేస్తూ.. ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని సియాటెల్ కోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. ఇది రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధం అని జడ్జి తెలిపారు. ఇటీవల జనవరి 20న అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణం చేసిన తర్వాత 200 కార్యనిర్వాహక ఆదేశాలను ట్రంప్ జారీ చేశారు.

వాటిలో అమెరికాకి వలస వచ్చే వారికి అమెరికాలో పిల్లలు పుడితే.. ఆ పిల్లలకు పుట్టగానే అమెరికా పౌరసత్వం వచ్చేస్తుందనే హక్కును రద్దు చేసిన ఆదేశం కూడా ఉంది. ఇది ఫిబ్రవరి 20, 2025 తర్వాత అమల్లోకి వస్తుందని తెలిపారు.

**న్యాయ పోరాటం:** ట్రంప్ ఆదేశాన్ని వ్యతిరేకిస్తూ ఇల్లినాయిస్, వాషింగ్టన్, అరిజోనా, ఒరెగాన్ రాష్ట్రాల్లోని ప్రతిపక్ష డెమొక్రాట్ల బృందాలు సియాటెల్ ఫెడరల్ కోర్టుకు వెళ్లాయి. అమెరికా రాజ్యాంగం లోని 14వ సవరణ ప్రకారం.. పుట్టిన వెంటనే పౌరసత్వం వస్తుందనీ, అందుకు విరుద్ధంగా ట్రంప్ ఆదేశం ఉంది అని కోర్టులో ప్రతిపక్షం తరపు లాయర్లు వాదించారు.

అమెరికాలో పుట్టిన ఎవరికైనా పౌరసత్వం లభిస్తుందని తెలిపారు.ట్రంప్ తీసుకున్నది కీలకమైన, వివాదాస్పద నిర్ణయం కావడంతో.. సియాటెల్ డిస్ట్రిక్ట్ జడ్జి జాన్ కాఫ్నర్, ట్రంప్ ఆదేశాల్ని తాత్కాలికంగా ఆపేస్తూ తీర్పు ఇచ్చారు. 22 రాష్ట్రాలు,

మిగతా 2లో



## అప్పుడు మాఫియాను ప్రోత్సహించి.. ఇప్పుడు కుంభమేళాను వ్యతిరేకిస్తోంది: ఎస్పీపై యోగి ఫైర్

సమాజ్‌వాదీ పార్టీపై యూపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాఫియాలను ప్రోత్సహించిందని.. ఇప్పుడు మహా కుంభమేళాను వ్యతిరేకిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్కిపూర్ అసెంబ్లీ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా శుక్రవారం అయోధ్యలోని పాలియా కూడలి సమీపంలోని హారింగ్‌టన్‌గంజ్ మార్కెట్‌లో జరిగిన ర్యాలీ నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన

మిగతా 2లో

## దేశంలోనే సుసంపన్న రాష్ట్రం తెలంగాణ.. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్



**కరీంనగర్ :** దేశంలోనే తెలంగాణ సుసంపన్నమైన రాష్ట్రమని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ అన్నారు. కరీంనగర్ మున్సిపాల్టీలో నిరంతర మంచినీటి పథకంతో పాటు పలు అభివృద్ధి పనులను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ప్రారంభించారు. ఎన్నో పోరాటాలకు నిత్య చైతన్యాలకు.. ఎందరో త్యాగాలకు పురిటి గడ్డ కరీంనగర్ నేల అని, ఇక్కడి ప్రజలు నిత్యం ఉత్సహంగా కనిపిస్తున్నారని పేర్కొన్నారు. తెలుగులో ప్రసంగిస్తూ ఆయన కరీంనగర్ ప్రజలను ఆకట్టుకున్నారు.

**కరీంనగర్ అభివృద్ధి చేయడమే నా ధ్యేయం..**

కరీంనగర్ అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని కేంద్రం హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ లో నాలుగు వేల ఇళ్లకు నిరంతరాయంగా 24 గంటలపాటు నీళ్లందించడం గర్వకారణ మన్నారు. కరీంనగర్ సిటీ మొత్తానికి 24 గంటలపాటు తాగునీళ్లందించేందుకు కేంద్ర పట్టణాభివృద్ధి

మిగతా 2లో



## ఆయన.. పేదల కోసం జీవితాన్ని అంకితం చేశారు: కిషన్ రెడ్డి

**హైదరాబాద్:** భారతరత్న కర్పూరి ఠాకూర్.. పేదల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కర్పూరి ఠాకూర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద కిషన్ రెడ్డి, పార్టీ శ్రేణులు నివాళులు అర్పించారు. తర్వాత బీజేపీ-2025 డైరీని కిషన్ రెడ్డి ఆవిష్కరించారు.అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో కర్పూరి ఠాకూర్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. సోషలిస్టు నాయకుడిగా విద్యార్థి దశలోనే కర్పూరి అనేక పోరాటాలకు రూపకల్పన చేశారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ బడుగు, బలహీన వర్గాల కోసం జీవితాన్ని అంకితం చేశారని చెప్పారు. బిహార్‌కు విద్యాశాఖ మంత్రిగా, రెండుసార్లు ముఖ్యమంత్రిగా సేవలు అందించారని.. అప్పట్లోనే విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.



## తొలి పంజా!

### రూ.4.5 కోట్ల విలువ చేసే ఎర్రచందనం స్వాధీనం

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్‌లోని ఇటీవల కాలంలో ఎస్పీ సుబ్బారాయుడు పేరు ప్రతి ఒక్కరికీ సుపరిచితమే. ప్రతిరోజూ వార్తల్లో నలుగుతూనే ఉన్నారాయన. తెలంగాణ కేడర్ కు చెందిన సీనియర్ పోలీస్ అధికారిగా ఉన్న సుబ్బారాయుడు ప్రస్తుతం ఏపీలో పనిచేస్తున్నారు. సుబ్బారాయుడు ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడుకు అత్యంత సన్నిహితులంటూ స్వయంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రస్తావించారు. వైసీపీ నేతలను ఇబ్బంది పెట్టేందుకే ఆయనను తెలంగాణ నుంచి ఏపీకి తీసుకువచ్చారని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే%%% సుబ్బారాయుడును సప్త సముద్రాల అవతల ఉన్నా పట్టుకుని వస్తామంటూ జగన్ పవర్ పంచ్ డైలాగ్ సంధించారు.

**తొక్కిసలాట ఘటనలో బదిలీ వేటు...**

తిరుపతిలో ఇటీవల చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన సమయంలోనూ సుబ్బారాయుడు ప్రస్తావన బాగానే వినిపించింది. తొక్కిసలాట

మిగతా 2లో



## ఆ పెట్టుబడుల ద్వారా 75 వేల వరకు ఉద్యోగాలు

### - టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్:** ప్రజలను మభ్యపెట్టడం, ఆచరణ సాధ్యం కాని హామీలివ్వడమే బీఆర్ఎస్ పని అని మండిపాటుదావోస్ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 50 వేల నుంచి 75 వేల ఉద్యోగాలు లభించే అవకాశముందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ గత పదేళ్లలో రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ పెద్దగా తెచ్చిన పెట్టుబడులు లేవన్నారు. అభివృద్ధి, పెట్టుబడులపై బీఆర్ఎస్ ఓసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. దావోస్‌లో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లడం వల్ల పెట్టుబడులపై నమ్మకం కుదిరిందన్నారు. తెలంగాణ పెవిలియన్ రద్దీగా మారిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకు వచ్చాయన్నారు. తమని విమర్శించే ప్రతిపక్షాలు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు.ప్రజలను మభ్యపెట్టడం, ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వడమే బీఆర్ఎస్ పని అని విమర్శించారు. గత ప్రభుత్వ పాలన కారణంగా నెలకు ఆరున్నర వేల కోట్ల రూపాయల వడ్డీని కడుతున్నట్లు చెప్పారు. మంచి జరుగుతుంటే ప్రశంసించడం నేర్చుకోవాలని ప్రతిపక్షానికి హితవు పలికారు.

## ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు.. 8 మంది దుర్మరణం



# తొలి పంజా! రూ.4.5 కోట్ల విలువ చేసే ఎర్రచందనం స్వాధీనం

సమయంలో తిరుపతి జిల్లా ఎస్పీగా ఉన్న సుబ్బారాయుడును ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ ఘటనకు బాధ్యులను చేస్తూ డీఎస్పీని సస్పెండ్ చేసిన చంద్రబాబు సర్కారు. తనకు ఇష్టమైన సుబ్బారాయుడిని మాత్రం బదిలీతో సరిపెట్టిందని వైసీపీ విమర్శలు సంధించింది. అయితే ఈ విమర్శలను అంతగా పట్టించుకోని చంద్రబాబు సుబ్బారాయుడుకు తిరుపతిలోనే పోస్టింగ్ ఇచ్చారు. తిరుపతి కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఎర్రచందనం నిరోధక టాస్క్ ఫోర్స్ ఎస్పీగా సుబ్బారాయుడు నియమితులయ్యారు.

**ఇదీ ఎస్పీ సుబ్బారాయుడు పంజా!**

ఈ పోస్టు దాదాపుగా రాష్ట్ర స్థాయి పోస్టు కిందే లెక్క. ఎర్రచందనం అక్రమ తరలింపుపై ఎక్కడైనా ఈ టాస్క్ ఫోర్స్ దాడులు చేయవచ్చు. ఎర్రచందనాన్ని పట్టుకోవచ్చు. స్మగ్లర్లను అరెస్ట్ చేయవచ్చు. ఈ పోస్టులో అలా చేరారో, లేదో సుబ్బారాయుడు పంజా విసిరారు. మాటు వేసి మరీ కోట్ల రూపాయల విలువ చేసే ఎర్రచందనాన్ని పట్టేసుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రచందనాన్ని తరలిస్తున్న ఓ కంటైనర్ లారీతో పాటు ముగ్గురు అంతరాష్ట్ర స్మగ్లర్లను పట్టుకున్నారు. ఇటీవలి కాలంలో ఓ కంటైనర్ నిండా సరుకును పట్టుకోవడం ఇదే ప్రథమమని చెప్పాలి.

**రూ.4.5 కోట్ల విలువ చేసే ఎర్రచందనం దుంగలు స్వాధీనం**

చిత్తూరు నగరంలో కలెక్టరేట్ నుంచి కొన్ని కిలో మీటర్ల దూరం వెళితే రాష్ట్ర సరిహద్దు దాటేసి తమిళనాడులో అడుగుపెట్టవచ్చు. అంతా అటవీ ప్రాంతమే. గుడిపాల మండలంలోని మూడు గ్రామాలు దాటితే అంతరాష్ట్ర సరిహద్దు వచ్చేస్తుంది. అక్కడికి సమీపంలో అటవీ దారి నుంచి వచ్చే రోడ్డును ప్రధాన రహదారిలో కలిపేందుకు ఓ అండర్ పాస్ ఉంది. ఎస్పీ సుబ్బారాయుడు తన బృందంతో అక్కడే నిఘా వేశారు.అదే సమయంలో అటుగా మెయిన్ రోడ్డు ఎక్కుతున్న కంటెయినర్ ను తనిఖీ కోసం నిలపగా దానిని వదిలేసి స్మగ్లర్లు పరారయ్యేందుకు యత్నించారు. దీంతో అలర్ట్ అయిన సుబ్బారాయుడు బృందం.. వారిని పట్టుకుని కంటెయినర్ ను ఓపెన్ చేయగా రూ.4.5 కోట్ల విలువ చేసే ఎర్రచందనం దుంగలు బయటపడ్డాయి. కంటెయినర్ సహా ఎర్రచందనాన్ని గోడౌన్ కు తరలించిన సుబ్బారాయుడు అంతరాష్ట్ర స్మగ్లర్లుగా గుర్తించి ముగ్గురిని కటకటాల వెనక్కి పంపించారు.

# జీఎస్టీ తగ్గింపుపైనే ఆ రంగం ఆశలు.. డ్రైఫ్రూట్ వ్యాపారుల ప్రధాన డిమాండ్లు ఇవే..!




కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నాను. ఎన్నికలు అయ్యాక కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పూర్తి స్థాయి బడ్జెట్ కాబట్టి చాలా రంగాలు బడ్జెట్‌లో ప్రకటనలపై ఆసక్తిగా ఉన్నారు. తమ రంగాలకు ఏమైనా పన్ను మినహాయింపులు లభిస్తాయా? అని కోటి ఆశలతో ఉన్నారు.

ఈ నేపథ్యంలో కేంద్ర బడ్జెట్-2025పై డ్రైఫ్రూట్స్ రంగం పెట్టుకున్న ఆశల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. భారతదేశంలో కరోనా తర్వాత ప్రజల్లో ఆరోగ్య అభిలాష పెరగడంతో డ్రైఫ్రూట్స్ వినియోగం బాగా పెరిగింది. అయితే డ్రైఫ్రూట్స్ ఎక్కువ భాగం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటూ ఉంటారు.

అయితే ఇటీవల దేశంలోని డ్రై ఫ్రూట్స్ వ్యాపారుల సంస్థ అయిన నట్స్ అండ్ డ్రై ఫ్రూట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎన్‌డీఎఫ్‌సీ) ఇటీవల వాల్‌నట్‌లపై కిలో ప్రాతిపదికన దిగుమతి సుంకాన్ని హేతుబద్ధం చేయాలని, జీఎస్టీను 5 శాతానికి తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరింది. దాని ప్రీ-బడ్జెట్ ప్రతిపాదనలలో సెక్టార్ కోసం ప్రొడక్షన్-లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) పథకాన్ని ప్రవేశపెట్టాలని కోరింది. భారతదేశానికి సంబంధించిన డ్రై ఫ్రూట్ మార్కెట్ 18 శాతం వార్షిక వృద్ధి రేటు (సీఏజీఆర్) వద్ద పెరుగుతోంది.

2029 నాటికి యూఎస్‌డీ 12 బిలియన్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. దేశంలో మొత్తం వాల్‌నట్ ఉత్పత్తిలో 90 శాతానికి పైగా కశ్మీర్‌లోనే జరుగుతోంది. ఈ దృష్ట్యా ప్రస్తుతం 100 శాతం దిగుమతి సుంకం ఉన్నప్పటికీ స్థానిక రైతులను రక్షించాల్సిన అవసరం ఉందని ఎన్‌డీఎఫ్సీ అధ్యక్షుడు గుంజన్ వి జైన్ తెలిపారు. ఫిబ్రవరి 11-14 వరకు ముంబైలో జరగనున్న మేవా ఇండియా ట్రేడ్ షోకు సంబంధించిన రెండో ఎడిషన్‌ను ప్రకటించిన జైన్ ఆధారిత పన్నుకు బదులుగా వాల్‌నట్‌లపై కిలో-కిలో దిగుమతి సుంకాన్ని కోరాలని నిర్ణయించామని వివరించారు.

వాల్‌నట్‌పై దిగుమతి సుంకాన్ని కిలోకు రూ.150గా నిర్ణయించాలని కౌన్సిల్ సూచించింది. బాదంపప్పుపై కిలోకు రూ.35 రేటుతో చేయాలని కోరింది. ప్రస్తుతం, భారతదేశం దేశీయ డిమాండ్‌ను తీర్చడానికి చిలీ, యూఎస్‌ఏ నుంచి వాల్‌నట్ దిగుమతులపై ఎక్కువగా ఆధారపడి ఉంది.

వాల్‌నట్‌లు, ఇతర డ్రై ఫ్రూట్స్‌లో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు ఉత్పత్తి ప్రాంతాలను విస్తరించేందుకు సబ్సిడీలను పెంచాలని కూడా కౌన్సిల్ అభ్యర్థించింది.

ఎన్‌డీఎఫ్‌సీ నట్స్‌పై 18 శాతం నుంచి 5 శాతానికి వస్తు సేవల పన్ను (జీఎస్టీ) తగ్గించాలని డిమాండ్ చేసింది. ముఖ్యంగా ప్రజల ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జీఎస్టీ తగ్గింపును ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఈ కౌన్సిల్ చిన్న, మధ్య తరహా ఆపరేటర్లను లక్ష్యంగా చేసుకుని ఉత్పత్తి-అనుసంధాన పథకాన్ని అమలు చేయాలని ప్రతిపాదిస్తుంది.

# ఈ ఏడాది మేడిన్ ఇండియా చిప్ విడుదల.. వివరాలు వెల్లడించిన కేంద్ర మంత్రి



మనిషి జీవితంలో ప్రతి నిత్యం ఎలక్ట్రానిక్స్ వస్తువుల అవసరం ఉంటుంది. అవి లేకుండా ఒక క్షణం గడిచే అవకాశం లేదు. ఫోన్ నుంచి వాషింగ్ మెషీన్, కంప్యూటర్, టీవీ.. ఇలా ప్రతిదీ మనకు చాలా కీలకమవుతాయి. ఇవి పనిచేయడానికి సెమీ కండక్టర్ లేదా చిప్ అనేది ఛ్లాలా అవసరం. ఎలక్ట్రానిక్స్ వస్తువుల పనితీరు దీని పైనే ఆధారపడి ఉంటుంది. వీటి తయారీలో మన దేశం కూడా దూసుకుపోతోంది.%2025లో మొదటి మేడ్ ఇన్ ఇండియా చిప్ ను విడుదల చేయనునట్టు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సందర్భంగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. స్విట్జర్లాండ్ లోని దావోస్ జరుగుతున్న డబ్ల్యూఈఎఫ్ సదస్సుకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్వని వైష్ణవ్ వెళ్లారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలను వెల్లడించారు. భారత దేశ సెమీ కండక్టర్ ప్రోగ్రామ్ పై పరిశ్రమ వాటాదారులు విశ్వాసం కనబర్చారన్నారు. తమ మేడిన్ ఇండియా చిప్ ఈ సంవత్సరం విడుదల అవుతుందన్నారు. తాము పార్ట్ ఫర్ మిలియన్ స్వచ్ఛత నుంచి పార్ట్ ఫర్ బిలియన్ స్వచ్ఛత స్థాయికి వెళ్లాలని, దీని కోసం భారీ పరివర్తనాత్మక మార్పులు అవసరమన్నారు. వాటిని సాధించడానికి పరిశ్రమ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మన దేశంలో సెమీ కండక్టర్, డిస్ ప్లే తయారీ కోసం 2021 డిసెంబర్ లో రూ.76 వేల కోట్లతో సెమికాన్ ఇండియా ప్రోగ్రామ్ కు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆమోదం తెలిపారు. సెమీ కండక్టర్లు, డిస్ ప్లే తయారీ, డిజైన్ ఎకోసిస్టమ్ లలో పెట్టుబడి పెట్టే కంపెనీలకు ఆర్థిక సాయం అందించడం దీని ప్రధాన ఉద్దేశం. అలాగే డిజిటల్ ఇండియా కార్పొరేషన్ లో స్వతంత్ర వ్యాపార విభాగంగా ఇండియా సెమీ కండక్టర్ మిషన్ (ఐఎస్ఎం)ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీర్ఘకాలిక వ్యూహాలను రూపొందించటానికి, నడిపించడానికి ఈ విభాగానికి పరిపాలన, ఆర్థిక స్వయం ప్రతిపత్తి కూడా కల్పించింది.సెమీ కండక్టర్ల పరిశ్రమను ప్రోత్సహించడం కోసం విదేశీ పెట్టుబడులను సైతం మన దేశం ఆకర్షిస్తోంది. ఎన్ఎక్స్ పీ సెమీ కండక్టర్స్ భారత దేశంలో దాని ఆర్అండ్ డీ ప్రయత్నాలను రెట్టింపు చేయడానికి ఒక బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది. అలాగే దేశంలో సెమీకండక్టర్ల తయారీకి సంబంధించి అనలాగ్ డివైజెస్ టాటా గ్రూపుతో సహకరిస్తోంది. మైక్రో టెక్నాలజీ గుజరాత్ లో 2.75 బిలియన్ డాలర్లతో అసెంబ్లింగ్, టెస్టింగ్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తోంది. దీని ద్వారా 5 వేల ప్రత్యక్ష ఉద్యోగాలు, 15 వేల కమ్యూనిటీ ఉద్యోగాలు వచ్చే అవకాశం కలుగుతుంది. ఒక నివేదిక ప్రకారం 2026 నాటికి మన దేశంలో 63 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా.

# బడ్జెట్‌లో వేతన జీవులకు గుడ్‌న్యూస్.! రూ.10 లక్షల వరకు ఐటీ లేదు.?




వేతనజీవులూ.. మీకోసమే ఈ వార్త. కేంద్ర బడ్జెట్ అనగానే, మనకేమీ ఉండదని రొటీన్‌గా అనుకోకండి. ఏమో గుర్రం ఎగరావచ్చు అనుకోండి. ఎందుకంటే, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, ధమాకా న్యూస్ రెడీ చేస్తున్నారు. బడ్జెట్‌కు ముందే హల్వా టేస్ట్.. మనం కూడా చూడొచ్చని ఢిల్లీ నుంచి కథనాలు గుప్పుమంటున్నాయి. బడ్జెట్ ధమాకాపై బ్రేకింగ్స్‌ను చూద్దాం..

%ఫిబ్రవరి ఒకటోతేదీన కేంద్ర బడ్జెట్‌లో వేతన జీవులకు గుడ్‌న్యూస్ వస్తుందా? ఇప్పుడే ఢిల్లీ నుంచి మన గల్లీదాకా ఇదే ఇంట్రస్టింగ్ న్యూస్. మధ్యతరగతిపై ధరలభారాన్ని తగ్గించి, వినిమయాన్ని పెంచేందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కసరత్తు చేస్తున్నారు. ఏడాది మీ వేతన సంపాదన 10 లక్షల వరకు ఉంటే మీరు ఇన్‌కమ్ ట్యాక్స్ పరిధిలోకి రాకపోవచ్చు. అదే సందర్భంలో వార్షికాదాయం 15 నుంచి 20 లక్షల రూపాయలు ఉన్నవారికి 25 శాతం ట్యాక్స్ విధించే యోచన కూడా చేస్తున్నారు. ఈ రెండు నిర్ణయాలను బడ్జెట్‌లో ప్రకటిస్తే, సర్కారీ ఖజానాపై 50వేల కోట్ల నుంచి నుంచి లక్ష కోట్ల రూపాయల భారం పడుతుందని లెక్కలు కూడా తీశారు. మొత్తానికి కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతారకైతే ఏడాదికి ఏడు లక్షల రూపాయల వరకు ఆదాయం ఉన్నవారు ట్యాక్స్ పరిధిలోకి రారు. ఈ పరిమితిని 10 లక్షల రూపాయల పెంచే సాధ్యాసాధ్యాలను లెక్కలమంత్రి అన్వేషిస్తున్నారు.వాస్తవానికి ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రవేశపెట్టే బడ్జెట్లలో మధ్యతరగతికి ఇన్‌కమ్‌ట్యాక్స్ విషయంలో పెద్దగా గుడ్‌న్యూస్‌లు ఉండవు. కానీ దేశంలో ప్రస్తుతం ధరలు పెరుగుతున్నాయి. మధ్యతరగతి ప్రజలు ఆదాయం కూడా పెద్దగా పెరగడం లేదు.

# ట్రంప్‌కు మొట్టికాయ్ - బర్త్ రైట్ రద్దు ఆర్డర్‌కు కోర్టు బ్రేక్

కొన్ని సివిల్ సంఘాలు కూడా ఈ అంశంపై కోర్టుకు వెళ్లాయి.

**భారీగా జననాలు :** మరోవైపు అమెరికాకి వలస వచ్చిన వారు.. వెంటనే పిల్లల్ని కనేలా ప్లాన్ చేసుకుంటున్నారు. ఫిబ్రవరి 20లోపే పిల్లలు పుట్టేలా.. సిజేరియన్ ఆపరేషన్స్ చేయించుకోవడానికి కూడా రెడీ అవుతున్నారు. 9 నెలలు నిండకపోయినా.. బలవంతంగా కనేసేందుకు రెడీ అవుతున్నారు. పిల్లలు వేగంగా పెరగడానికి ఏయే ఆహారాలు తీసుకోవాలో, అవి ఇప్పుడు గబగబా తీసుకుంటున్నారు. తద్వారా త్వరగా పిల్లలు పుట్టినా, వారికి శారీరకంగా, మానసికంగా సమస్య రాదు అనుకుంటున్నారు. ఇలా ట్రంప్ తీసుకున్న నిర్ణయం లక్షల మంది జీవితాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది.

# ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు.. 8 మంది దుర్మరణం

**మహారాష్ట్ర :** మహారాష్ట్రలోని ఓ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో జరిగిన భారీ పేలుడు ఘటనలో ఎనిమిది మంది దుర్మరణం చెందారు. మరో ఏడుగురు గాయపడ్డారు. మరికొందరు లోపల చిక్కుకపోయినట్లు తెలుస్తోంది. వీరిని రక్షించేందుకు రిస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. అంబులెన్స్‌లో ఘటనా స్థలికి చేరుకున్నాయి. మహారాష్ట్ర బండారా జిల్లాలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో పేలుడు ఘటన జరిగింది. ఈ పేలుడు ఘటనలో 8 మంది దుర్మరణం చెందగా..ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. శుక్రవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ఈ పేలుడు ఘటన చోటు చేసుకుంది. ప్రాథమిక సమాచారం మేరకు ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలోని ఆర్కే బ్రాంచ్ సెక్షన్‌లో ఈ భారీ పేలుడు ఘటనతో పై కప్పు కూలిపోయింది. దీంతో 12 మంది లోపల చిక్కుకుపోయారు. వీరిలో ఇద్దరిని కాపాడగా.. మిగిలిన 10 మంది కోసం రిస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. భారీ సంఖ్యలో ఫైర్ ఇంజిన్లు, అంబులెన్స్‌లు ఘటనా స్థలి వద్దకు చేరుకున్నాయి.జిల్లా అధికార యంత్రాంగం సహాయక చర్యలను పర్యవేక్షిస్తోంది. అటు రాష్ట్ర విపత్తుల నిర్వహణ దళం సిబ్బంది కూడా సహాయక చర్యల్లో పాలుపంచుకుంటోంది. పేలుడుకు కారణాలు తెలియడం లేదు. దీనిపై విచారణ జరుపుతున్నట్లు అధికారులు తెలిపారు.

**ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో పేలుడు ఘటన..**

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో పేలుడు ఘటనపై మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోల్ స్పందించారు. ఇది కేంద్ర ప్రభుత్వ వైఫల్యంగా ఆరోపించారు.

# దేశంలోనే సుసంపన్న రాష్ట్రం తెలంగాణ.. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్

శాఖ నుండి సాయం చేయాలని కోరారు. కరీంనగర్ లో డంపింగ్ యార్డు సమస్య నుండి ప్రజలకు విముక్తి కల్పించాలన్నారు. స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లిస్తే కొట్లాడి సాధించినట్లు చెప్పారు. వేములవాడ రాజన్న ఆలయం, అలాగే కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను రామాయణ్ సర్క్యూట్ లో చేర్చి అభివృద్ధి చేస్తామన్నారు. సిరిసిల్ల, వంగర ప్రాంతాల్లో నవోదయ స్కూల్ ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

**కరీంనగర్‌లో ఈఎస్ఐ ఆస్పత్రి..** కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ తెలిపారు. రాష్ట్రంలోని 32 జిల్లాల్లో జాతీయ రహదారులను అభివృద్ధి చేశామన్నారు. కరీంనగర్ లో పుట్టిన బిడ్డగా, మానేరు నీరు తాగిన వ్యక్తిగా చెబుతున్నా కరీంనగర్ ను సమగ్రాభివృద్ధి చేయాలని కంకణం కట్టుకున్నానని, రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేస్తానని చెప్పారు.

# అప్పుడు మాఫియాను ప్రోత్సహించి.. ఇప్పుడు కుంభమేళాను వ్యతిరేకిస్తోంది: ఎస్పీపై యోగి ఫైర్

బహిరంగ సభలో యోగి మాట్లాడుతూ.. సంపద ముసుగులో చిక్కుకునే ఎవరైనా నిజమైన సోషలిస్టులు కాదని డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఒకప్పుడు సోషలిస్టుల గురించి చెప్పారని గుర్తు చేశారు. నేటి సోషలిస్టులు ఆస్తి విషయాలలో మాత్రమే చిక్కుకుంటున్నారని.. వారి జెండాలు ప్రతిచోటా ఖాళీ ప్లాట్లలో నాటుతున్నారని మండిపడ్డారు. మహాకుంభమేళా కోసం ప్రయాగ్‌రాజ్‌వైపు దేశం, ప్రపంచ ప్రజలు ఆకర్షితులవుతుండగా.. నేరస్థులను, మాఫియాలను రక్షించేందుకు వారి జెండాలు ఉన్నాయని విమర్శించారు. సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు.. మహాకుంభమేళాపై రోజూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, ఉప ఎన్నికల కోసం ఎస్పీ అవధేష్ ప్రసాద్ తనయుడు అజిత్ ప్రసాద్‌ను రంగంలోకి దింపింది. భారతీయ జనతా పార్టీ ఈ స్థానం నుంచి చంద్రభాన్ పాశ్వాన్‌ను బరిలో నిలిపింది. అంతకుముందు, సమాజ్‌వాదీ పార్టీ ఎంపి అవధేష్ ప్రసాద్ మిల్కిపూర్ ఉప ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎస్‌పిని గెలిపించి చరిత్ర సృష్టించాలని ప్రజలు పూర్తిగా నిర్ణయించుకున్నారని అన్నారు.ద

# 6 నెలల వరకు బంగారం కొనలేమా.? బాబోయ్.! ఆల్‌టైమ్ రికార్డు..




బంగారం కొనాలనుకున్నవారికి అచ్చేదిన్ ముగిసినట్లే. గోల్డ్ షాపింగ్ చేయాలనుకున్నవారు తమ కొనుగోళ్లు తగ్గించుకోవాల్సిందే. ఇక దిగువ మధ్యతరగతి కుటుంబాలైతే పసిడి మీద ఆశలు వదులుకోవాల్సిందే. ఎందుకంటే గోల్డ్ ధరలు పెరుగుతున్నాయి. ఆ వివరాలు ఎలా ఉన్నాయో ఈ స్టోరీలో ఇప్పుడు తెలుసుకుందామా మరి.? ట్రంప్ జమానాలో బంగారం ధరలు ఊపందుకున్నాయి. వచ్చే 6 నెలల వరకు బంగారం రేట్లు అస్థిరంగా కొనసాగుతాయని అంచనా వేస్తున్నారు. అప్పటివరకు అధిక ధరలు కొనుగోళ్లపై ప్రభావం చూపిస్తాయని పేర్కొంటున్నారు. ఇన్వెస్టర్లకు మాత్రం ఉపయోగకరమేనని అంటున్నారు. స్పాట్ గోల్డ్, గోల్డ్ ఫ్యూచర్స్‌లో దూకుడు కనిపిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం ధర 2781 డాలర్లుగా ఉంది. అటు మనదేశంలోనూ బంగారం ధర పెరుగుతోంది. ఇండియన్ బులియన్, జువెలరీ అసోసియేషన్(%×దీజీూ%) ప్రకారం తొలిసారి రూ. 80, 194 దాటింది. 2024, అక్టోబర్ 30 నాటి రూ. 79, 681ని దాటేసింది. ట్రంప్ తాజా నిర్ణయాలతో ఆర్థికవ్యవస్థలు దెబ్బతింటాయని ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. అందుకే బంగారం ధరలు పెరుగుతున్నాయి.

**బంగారం పెరగడానికి 4 కారణాలు..**

బంగారం పెరగడానికి నాలుగు కారణాలు కనిపిస్తున్నాయన్నారు బిజినెస్ నిపుణులు. అంతర్జాతీయంగా పసిడికి డిమాండ్ పెరుగుతోందని.. ట్రంప్ వచ్చిన తర్వాత ఆర్థికమాంద్య భయాలు పెరిగిపోయాయని తెలిపారు. బంగారం నిల్వలు పెంచుకోవడానికి అన్ని దేశాల సెంట్రల్ బ్యాంకులు ఫోకస్ చేస్తున్నాయి. మరోవైపు అంతర్జాతీయంగా యుద్ధభయాలు పెరిగాయి. ఈ పరిస్థితుల్లో స్టాక్‌మార్కెట్లు అంత సేఫ్ కాదని నిపుణులు అంచనా వేస్తున్నారు. అందుకే బంగారంపై భారీగా పెట్టుబడులు పెరుగుతున్నాయి. అలాగే మన స్టాక్‌మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు తమ షేర్లను అమ్ముకుంటున్నారు. దీంతో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం పతనం అవుతోంది. ఈ అన్ని కారణాలతో బంగారం ధర పెరుగుతోందని ఆర్థిక వేత్తలు అంచనా వేస్తున్నారు.

# నూతన అవుట్ పోస్ట్ నాగల్ గిద్ద పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ ,ఎంపీ, ఎమ్మెల్యే







**సత్యమేవజయతే నాగల్ గిద్ద** నాగల్ గిద్దా మండల పరిధిలోని మోర్గి గేట్ వద్ద నూతన అవుట్ పోస్ట్ నాగల్ గిద్ద పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ %జఒ%.రూపేష్ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు అడిషనల్ ఎస్పీ సంజీవ్ రావు కలిసి ప్రారంభించారు

అనంతరం ఎస్పీ మాట్లాడుతు శాంతిభద్రతలకు పోలిసులు కట్టుబడిఉన్నారు అన్నారు.ఎంపీ,ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పోలీస్ స్టేషన్ వలన కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ ఈ 3 రాష్ట్రాలకు సంబంధించిన ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు అన్నారు మరియు వేరే మండలాలలో కూడా పోలీస్ స్టేషన్ భవనాలను గత ప్రభుత్వం పట్టించుకున్న పాపను పోలేదు కానీ మా ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి ఒక్క ప్రభుత్వ భవనాలను అన్ని%శీ%టినీ సరిచేసి నిర్మిస్తున్నామని అన్నారు మరియు నాగల్ గిద్ద మండలంలో ఇండస్ట్రియల్ పార్క్ ఈ మండలంలో ఏర్పాటు చేద్దామని మోర్గి గ్రామ శివారులో గత కొద్దిరోజులు యిక్కడికి %=ఱూ% గారితో మరియు అధికారులతో కలిసి భూమిని పరిశీలించడం జరిగింది తప్పకుండా మన నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ తెచ్చి అనేక మంది యువతీ యువకుల కు ఉపాధి కల్పిస్తాం అని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు నారాయణఖేడ్ సిఐ మరియు తదితర మండలాల ఎస్సైలు పోలిసు సిబ్బంది మరియు నాగల్ గీద్ధ మండల ప్రజా ప్రతినిధులు మరియు ఇతర నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రజాపాలన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఎమ్మెల్యే



**సత్యమేవజయతే నాగల్ గిద్ద** నాగల్ గిద్దా మండల పరిధిలోని కరస్ గుత్తి గ్రామంలో ప్రజాపాలన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ మరియు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ సంజీవ రెడ్డిఅనంతరం ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క నిరుపేదలకు అర్హులైన వారికి ప్రతి ఒక్క పథకం అమలు చేస్తాం ఎవరు కూడా అధైర్యపడద్దు అని ఎంపీ, ఎమ్మెల్యే అన్నారు

తెలంగాణ ఏర్పడిన మొదటి సంవత్సరంలో 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కి అప్పజెప్పారు కానీ ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 7 లక్షల కోట్ల అప్పుతో మన కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పజెప్పారు రాష్ట్రాన్ని మొత్తం అప్పుల కుప్పగా మార్చారు ఎంతో మంది కాంట్రాక్టర్ లకు బిల్లులు కూడా ఇవ్వకుండా మన నెత్తిన పెట్టీ వెళ్ళారు కావున వారు చేసిన అప్పులకు మిత్తిని కడుతూ ప్రజలకు కావలిసిన పథకాలను ప్రజలకు అందివ్వడం జరుగుతుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలలో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, పేద ప్రజలకు అందిస్తామని ఎమ్మెల్యే అన్నారు గత పది సంవత్సరాల నుంచి ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డులను ఇవ్వలేదు అని ఎమ్మెల్యే అన్నారు కానీ మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందివ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు అనంతరం గ్రామంలోని రైతు బీమా లబ్ధిదారులకు చెక్కులను అందిఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో వారితో పాటు మండలఎమ్మార్వో, ఎంపీడీఓ,స్పెషల్ అధికారులు,గ్రామ కార్యదర్శి గోపాల్ రెడ్డి మరియు మాజీ ఎంపీపీ శంకరయ్య స్వామి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాణిక్ రావు,మాజీ సర్పంచులు గుండే రావు పాటిల్,ప్రభాకర్ రెడ్డి, పిఏసీయస్ చైర్మెన్లు శ్రీకాంత్,అశోక్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సచిన్ పాటిల్ ఆకాష్ రావు ,వినోద్ పాటిల్, మాజీ ఎంపిటిసి రమేష్ చౌహాన్,పండరి నాథ్ ,నారాయణ జాదవ్,విఠల్ రెడ్డి, సోపన్ రావు, అంబరేష్,మాజీ జడ్పీటీసి రూప్ సింగ్,వివిధ శాఖల అధికారులు, కరస్ గుత్తి గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.**

**-అర్హులందరికీ సంక్షేమ పథకాలు లబ్ధి చేకూర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రజా పాలన గ్రామ సభలు.**



**సత్యమేవ జయతే -కొండాపూర్** జిల్లాలోని అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యంగా గ్రామసభలు నిర్వహిస్తున్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు.

శుక్రవారం కొండాపూర్ మండలం గుంత పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు కలెక్టర్ వల్లూరు క్రాంతి, పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయా గగ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో జిల్లా కలెక్టర్, కలెక్టర్లు మాట్లాడారు. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద లబ్ధి పొందేందుకు గాను అర్హులైన ప్రతి ఒక్కరు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ప్రారంభిచనునట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ముసాయిదా జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళనకు, అపోహలకు గురి కావలసిన అవసరం లేదన్నారు. అర్హత కలిగిన వారందరూ కూడా మళ్ళీ గ్రామ సభలో లేదా ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామని భరోసా కల్పించారు. ఈ మేరకు గ్రామాలలో అర్హులైన వారు ఆయా సంక్షేమ పథకాల కింద దరఖాస్తులు చేసుకునేలా విద్యావంతులు, యువకులు ,గ్రామ పెద్దలు చొరవ చూపాలని సూచించారు. గ్రామసభలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అర్హులైన అందరికీ పథకాలు వర్తిస్తాయని, ఇదొక నిరంతర ప్రక్రియ అని గ్రామస్తులకు తెలిపారు. ప్రజలు ఈ సభలను ఉపయోగించుకుని తమ అర్హతను నిర్ధారించి, పథకాల లబ్ధి పొందాలని సూచించారు.పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని అన్నారు. సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాహెకింద ఒక్కో విడతహె వేల రూపాయలు చొప్పున రెండు విడుదలకు 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం లేదా తొలగించడం జరగలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. అర్హుల నిర్ధారణ కోసం సామాజిక-ఆర్థిక సర్వే, మీ సేవా దరఖాస్తులు, గ్రామ సభలు, వార్డు సభల ద్వారా అందిన దరఖాస్తులను స్వీకరించి, సమగ్రంగా పరిశీలన జరుపుతున్నామని తెలిపారు . ప్రతి అర్హుడికి రేషన్ కార్డులు అందించేందుకు పారదర్శకంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం అర్హులైన సభ్యులకు సర్వే ఆధారంగా ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను వార్డు,గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించడం జరుగుతుందని అన్నారు. ఎక్కడ కూడా నిర్లక్ష్యాని తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని చెప్పారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు గ్రామ, వార్డు సభలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. లబ్ధిదారుల పేర్లు లిస్ట్‌లో రాకపోతే ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, గ్రామ, వార్డు సభలో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని,సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామసభల తరువాత కూడా తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన కేంద్రాలలో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఏపి నూతన డిజిపిగా హరీష్ కుమార్ గుప్తా



**సత్యమేవ జయతే - ఆంధ్రప్రదేశ్** ఆంధ్రప్రదేశ్ : ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా నియమితులయ్యే అవకాశముంది. 1992 బ్యాచ్ కు చెందిన ఆయన ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం డైరెక్టర్ జనరల్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 31న ప్రస్తుత డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు పదవీవిరమణ చేయనున్న నేపథ్యంలో హరీష్ కుమార్ గుప్తాను డీజీపీగా నియమించనున్నట్లు సమాచారం. తిరుమలరావు ప్రస్తుతం ఆర్టీసీ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పదవీవిరమణ తర్వాత ఆయన్ను ఆ పోస్టులో కొనసాగించే అవకాశముంది. సార్వత్రిక ఎన్నికల సమయంలో హరీష్ గుప్తాను ఎన్నికల సంఘం డీజీపీగా నియమించింది. దీంతో కొన్నిరోజుల పాటు ఆయన ఆ పోస్టులో కొనసాగారు. కూటమి అధికారంలోకి వచ్చాక తిరుమలరావును డీజీపీగా నియమించింది. ఆయన పదవీవిరమణ చేశాక సీనియారిటీ జాబితాలో 1991 బ్యాచ్ కు చెందిన అగ్నిమాపకశాఖ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ మొదటి స్థానంలో ఉంటారు. హరీషు కుమార్ గుప్తా రెండోస్థానంలో ఉన్నారు.

## కూలిన అంగన్‌వాడీ సెంటర్ పైకప్పు.. నలుగురు పిల్లలకు గాయాలు

**సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి :** అభం శుభం తెలియని చిన్నారులు చదువుకునే అంగన్‌వాడీ సెంటర్‌లో ప్రమాదం చోటు చేసుకుంది. పైకప్పు పాక్షికంగా కూలింది. ఈ శిథిలాలు మీద పడడంతో నలుగురు పిల్లలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. గాయపడ్డ చిన్నారులను చికిత్స నిమిత్తం నారాయణఖేడ్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆ పిల్లల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇక అంగన్‌వాడీ సెంటర్‌లో ఉన్న మిగతా పిల్లలను వారి నివాసాలకు పంపించారు. ఈ ఘటనపై మండల అధికారులు ఆరా తీశారు.

## రాష్ట్ర దేవాదాయ శాఖ పరిధిలోకి వెంకటేశ్వర స్వామి ఆలయం



**సత్యమేవ జయతే - జయశంకర్ భుపాలపల్లి** జయశంకర్ భుపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజుర్ నగర్ వద్ద గల శ్రీ భూనీల సమేత వెంకటేశ్వర స్వామి ఆలయాన్నిశుక్రవారం రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దేవాదాయ శాఖ అధికారులు పోలీస్ బందోబస్తుతో ఆలయంకు చేరుకొని ముందుగా హుండీలకు సీల్ వేసి,గోడపై నోటీస్ అంటించి వెళ్ళారు. దేవాదాయ శాఖ అనుమతి లేకుండా ఎవరైనా హుండీల సీల్ తొలగిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని నోటీసులో హెచ్చరికలు జారీ చేశారు.

## చిన్నారులను పరామర్శించిన జిల్లా కలెక్టర్: క్రాంతి వల్లూరు



**సత్యమేవజయతే / నారాయణఖేడ్:**అంగన్వాడి కేంద్రం భవనంపై పెచ్చులు ఊడి గాయపడిన అంగన్వాడి చిన్నారులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం పరామర్శించారు. నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రం భవనంపై కప్పు పెచ్చులూడి పడడంతో అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న ఐదుగురు చిన్నారులు గాయల పాలయ్యారు. వెంటనే అధికారులు నారాయణఖేడ్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్నారులకు చిన్న గాయాలయ్యాయని వారికి మెరుగైన చికిత్స అందించడం జరిగిందన్నారు. ముగ్గురిని డిశ్చార్జ్ చేస్తారని, మిగతా ఇద్దరినీ అబ్జర్వేషన్ లో పెట్టి డిశ్చార్జ్ చేయడం జరుగుతుందన్నారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితి బాగుందని చిన్నారుల తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు. బాధ్యులైన వారిపై కఠించారు తీసుకోవడం జరుగుతుందన్నారు ఆయనతో పాటు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, బి.డబ్ల్యు.ఓ వసంతకుమారి, ఖేడ్ ఆర్డీవో అశోక్ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, డాక్టర్ రమేష్ అధికారులు ఉన్నారు.

# ఉమ్మడి మండలంలో కను మరుగై పోతున్న సిపిఎం





### పార్టీ నాయకులు

### పట్టించుకోవడమే ఇందుకు కారణమా..?

### అసలు మండలంలో నాయకులు ఉన్నారా లేరా..?

### అయోమయంలో సిపిఎం పార్టీ

**సత్యమేవ జయతే** పుల్కల్ ఉమ్మడి మండలంలో గత 20 సంవత్సరాల నుండి సిపిఎం పార్టీ జెండా రెపరెపలాడేది కానీ గత కొన్ని సంవత్సరాల నుండి ఈ పార్టీ జెండా ఎగరకపోవడంతో ఉమ్మడి మండల ప్రజలు. ఆయా రంగంలో పనిచేస్తున్న కార్మికులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు ఎందుకంటే గతంలో పార్టీలో పనిచేసే నాయకులు కొన్ని అనివార్య కారణాలవల్ల వారు పార్టీకి సమయం ఇవ్వకపోవడం ఒక కారణం అయితే ఉమ్మడి మండలంలో పనిచేస్తున్న అంగన్వాడీలు ఆశ వర్కర్లు గ్రామ సేవకులు మిషన్ భగీరథ కార్మికులు పంచాయతీ కార్మికులు వాటర్ సప్లై కార్మికులు వికలాంగులు వృద్ధులు వితంతువులు అనేక రంగాల ప్రజలు ఈ సంఘంలో ఉండేవారు కానీ గత రెండు సంవత్సరాల నుండి ఏ ఒక్క నాయకులు వారి పాద సాధకులు వినేందుకు వచ్చిన పాపాన పోలేదు కావున అట్టి కార్మికులు తీవ్ర నిరాశతో ఉన్నారు ఇప్పటికైనా పార్టీ జిల్లా నాయకులు స్పందించి పుల్కల్ ఉమ్మడి మండలంలో ఎర్రజెండాను రెపరెపలాడాలని పలు సంఘాల నాయకులు కోరుతున్నారు పరిస్థితి ఇలాగే ఉంటే రాబోయే రోజుల్లో పూర్తిగా ఎర్రజెండా కనుమరుగై పోవడం ఖాయామని పలు సంఘాల నాయకులు పేర్కొన్నారు

## ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ

## శివన్నగూడ గ్రామ స్పెషల్ ఆఫీసర్ దశరథ్



**సత్యమేవ జయతే- కొండాపూర్** సంక్షేమ పథకాలు లబ్ధి చేకూర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ అని శివన్నగూడ గ్రామ స్పెషల్ ఆఫీసర్ దశరథ్ గ్రామ ప్రజా పాలన కార్యక్రమంలో ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా వచ్చినటువంటి స్పెషల్ ఆఫీసర్ దశరథ్ గారికి కాంగ్రెస్ పార్టీ శివన్నగూడ గ్రామ అధ్యక్షుడు సిహెచ్ శ్రీకాంత్, శాలువాతో సత్కరించారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ దశరథ్ మాట్లాడుతూ గ్రామంలో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని సందర్భంగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో శివన్నగూడ గ్రామ తాజా మాజీఉపసర్పంచ్ కొత్త కాపు ప్రభాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రసన్న, బిఆర్ఎస్ పార్టీ సంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు వినోద్ కుమార్, యువకులు వశిరం, గ్రామ పెద్దలు పాండ్రయ్య తదితరులు పాల్గొన్నారు

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర కమిటీ

## నేతలను సత్కరించిన రాష్ట్ర మంత్రి తుమ్మల



**సత్యమేవ జయతే- ఖమ్మం**ఖమ్మంలో ఇటీవల కాలంలో జరిగిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర కమిటీ ఎన్నికలో ఏకగ్రీవంగా ఎన్నికైన నగర అధ్యక్షులు యలమందల జగదీష్ , ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తుమ్మల క్యాంపు కార్యాలయంలో శాలువా తో సత్కరించారు. ఫిబ్రవరి మొదటి వారంలో జరిగే నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారానికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఆహ్వానించారు.ఈ సందర్భంగా నగర అధ్యక్షులు జగదీష్, ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నాయి బ్రాహ్మణులందరు కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకరానికి ముగ్గురు మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు తో పాటు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిసి ఆహ్వానించ నున్నట్లు తెలిపారు. తుమ్మలను కలిసిన వారిలో ఖమ్మం నగర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## లింగంపల్లి రెసిడెన్షియల్ జూనియర్

## కళాశాలకు వెళ్లేందుకు సీసీ రోడ్డు పనులు

## ప్రారంభం



**సత్యమేవ జయతే- మునిపల్లి** శుక్రవారం మునిపల్లి మండలం లింగంపల్లి గ్రామంలోని టీజీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల రోడ్ లో మన మంత్రి శ్రీ దామోదర్ సార్ గారి సహకారంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు, ఇందులో పాల్గొన్న మాజీ ఎంపీపీ రాంరెడ్డి , చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు పిల్లోడి సతీష్ , మండల నాయకులు మసూద్ పటేల్ , ఏఎంసీ డైరెక్టర్ ఖయ్యూం , మహమ్మద్ యదుల్, గ్రామ మైనారిటీ అధ్యక్షులు మౌలానా , మండల నాయకులు సంగన్న , ఎన్. వీరన్న పటేల్,మైనారిటీ అధ్యక్షులు ఇస్మాయిల్ పటేల్, ఏఈ మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.మసూద్ పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయి అని మన మంత్రి శ్రీ దామోదర్ సార్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు.

### వివిధ హెూదాలలో ప్రభుత్వ పథకాలలో అవకాశాలు



**సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల** రాజన్న సిరిసిల్ల : ఈరోజు పెద్దలు గౌరవనీయులు మా అన్నగారు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు గారిని నా కుటుంబ సభ్యులతో కలిసి సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మాల కులముకు ఐదు ఎకరాల భూమి కేటాయించాలని విజ్ఞప్తి చేస్తూ భవిష్యత్తులో మాలకులస్తులు అందరికీ నామినేటెడ్పోస్టులలో అవకాశం కల్పించాలని రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో నా సోదరులకు అవకాశం కల్పించాలని కోరడం జరిగింది అదేవిధంగా నా సోదరుడు వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమించిన పెద్దలు కాంగ్రెస్ పార్టీ పెద్దలందరికీ హృదయపూర్వక తెలియజేస్తూ భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా మాల కులస్తులు అందరికీ వివిధ హెూదాలలో ప్రభుత్వ పథకాలలో అవకాశాలు కల్పించాలని నా యొక్క విజ్ఞప్తి చేయడం జరిగింది మీ మేకల కమలాకర్.

## భర్త దొంగతనాలు మానకపోవటంతో..

## ఇద్దరు కుమార్తెలతో సహా ఉరి వేసుకొని తల్లి ఆత్మహత్య

### -తల్లితండ్రులను ఎదిరించి కులాంతర వివాహం

### చేసుకున్న ఆమెకు భర్త తీరు మనసు విరిగి కఠిన

### నిర్ణయం తీసుకున్న భార్య



**సత్యమేవ జయతే- ఖమ్మం** ఖమ్మం జిల్లా మధిర మండలం నిదానపురం గ్రామంలో చోటు చేసుకున్న ఘటనఐదేళ్ల క్రితం విజయవాడ నుంచి మధిరకు బస్సులో వస్తుండగా.. మధిర మండలం నిదానపురానికి చెందిన షేక్ బాజీ ఆమె పక్క సీట్లో కూర్చున్నపుడు అక్కడ వారిమధ్య ఏర్పడిన పరిచయం కాస్త ప్రేమగా మారడంతో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు.మౌనిక తల్లిదండ్రులు అందుకు ఒప్పుకోకపోవటంతో ఆమె బాజీతో వెళ్లిపోయి పెళ్లి చేసుకుంది. వీరికి మెహక్ (4), మెనురూల్ (3) అనే కుమార్తెలు ఉన్నారుఉద్యోగం చేస్తున్నానని చెప్పిన బాజీ.. నిజానికి పలు చోరీ కేసుల్లో నిందితుడని మౌనికకు తెలిసింది దీంతో చోరీలు మానేయాలని భర్తకు నచ్చజెప్పింది.. అయినా అతడిలో మార్పు రాలేదుఅయితే ఓ దొంగతనం కేసులో భర్తను పోలీసులు తీసుకెళ్లడంతో.. అవమానంతో ఇద్దరు కుమార్తెలకు ఉరి వేసి తాను ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపిన బంధువులు....

# కొండాపూర్ పేరుకే మండల కేంద్రం







**సత్యమేవ జయతే -కొండాపూర్**ఒకప్పటి కౌండిన్యపురమే ఇప్పటి కొండాపూర్, అయితే విషయం ఏమిటంటే కొండాపూర్ మండల కేంద్రం దినదిన అభివృద్ధి చెందినప్పటికీ కానీ కొండాపూర్ మండల కేంద్రంలో ఇప్పటివరకు బ్యాంకులు లేక చుట్టుపక్కల గ్రామస్తులు మండలంలోని పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు బ్యాంకుకు వెళ్లాలంటే అనంతసాగర్ వెళ్లాలి, లేకుంటే తొగరపల్లి ఎస్బిఐ బ్యాంకుకు వెళ్లాలి. కానీ కొండాపూర్ మండల కేంద్రంలో మాత్రం బ్యాంకు లేదు బ్యాంకు లేక గ్రామ ప్రజలు వేరే ప్రాంతాలకు వెళ్లడం జరుగుతుంది. అనేకమంది ప్రజలు ఖాతాలను సంగారెడ్డి, సదాశివపేట్, తొగరుపల్లి, అనంతసాగర్, తేర్పాల్, గ్రామాలలో బ్యాంకులో అకౌంట్లు ఉన్నాయి. వివిధ గ్రామాల ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వస్తుంటారు కానీ మండల కేంద్రంలో బ్యాంకు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం పట్ల అనేకసార్లు వినతి పత్రాలు సమర్పించడం జరిగింది ఇప్పటికీ బ్యాంకు నోచుకోలేదు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొండాపూర్ అభివృద్ధిలో దూసుకుపోతుంది. ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నప్పటికీ బ్యాంకు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా వివిధ బ్యాంకు శాఖ అధికారులు చొరవ చూపి మండల కేంద్రంలో బ్యాంక్ ఏర్పాటు చేయాలని ప్రజల చిరకాల కోరిక. ప్రజల కోరికలు మన్నించి బ్యాంక్ ఏర్పాటు చేయాలని కొండాపూర్ మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఖాతాదారులు మండల కేంద్రంలో బ్యాంకులో ఏర్పాటు చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## తెలంగాణ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్గా

## డాక్టర్ నరేంద్ర కుమార్



**సత్యమేవ జయతే - హైదరాబాద్ :** తెలంగాణ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్గా డాక్టర్ నరేంద్ర కుమార్ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ నరేంద్ర కుమార్ ప్రస్తుతం ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్గా పనిచేస్తున్నారు. మెడికల్ ఎడ్యుకేషన్ అకాడమిక్ డైరెక్టర్గా డాక్టర్ శివరామ్ప్రసాద్ను నియమించింది. ప్రస్తుతం జగిత్యాల మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్గా, అకాడమిక్ ఇంచార్జ్ డైరెక్టర్గా శివప్రసాద్ విధులు నిర్వర్తిస్తున్నారు.

### దావోస్ వేదికగా తెలంగాణ రాష్ట్రానికి రూ. 1.78 లక్షల కోట్లు పెట్టుబడులు

### -తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



**సత్యమేవ జయతే- హైదరాబాద్** దావోస్ వేదికగా తెలంగాణ రాష్ట్రానికి రూ. 1.78 లక్షల కోట్లు పెట్టుబడులు సాధించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కేంద్ర మంత్రి శ్రీ మనోహర్ లాల్ ఖట్టర్ గారు అభినందించారు. దేశ ప్రధానమంత్రి దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలపాలంటున్నారని, అందులో తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలపాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు.

సత్యమేవ జయతే



## ఈ బతుకుల రోడ్డుతో ఇంకెన్నా ఇంకెన్నాళ్లు ఇబ్బందులు

## -దేవరంపల్లి వ్యాపూరం గ్రామాల మధ్యన ఉన్నటువంటి గతుకుల రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు

**-దేవరంపల్లి వ్యాపూరం గ్రామాల మధ్యన ఉన్నటువంటి గతుకుల రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**

**-రాత్రి సమయంలో యాక్సిడెంట్ అవుతున్న వైనం,**

**-వానాలకు పంచర్లవుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**

**-ఇప్పటికైనా వికారాబాద్ ఎమ్మెల్యే మరియు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ తమ దృష్టికి తీసుకొని ఈ రోడ్డును బాగు చేయించాలని కోరుతున్న రెండు గ్రామాల ప్రజలు**





**సత్యమేవ జయతే- నవాబ్ పేట్** వికారాబాద్ జిల్లా నవపేట్ మండలంలోని వ్యాపురం, మరియు మూమెంట్ పేట్ మండలం దేవరం పల్లి గ్రామాల మధ్యల ఉన్నటువంటి గతుకుల రోడ్డుతో దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మన దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు ఈ రెండు గ్రామాల మధ్యల బీటీ రోడ్డు లేదు. వికారాబాద్ నియోజకవర్గానికి ఎంతో మంది ఎమ్మెల్యేలు మారారు, ఈ రెండు మండలాలకు ఎంపీపీలు జడ్పీటీసీలు కూడా మారారు. కానీ రెండు గ్రామాల మధ్యలో ఉన్నటువంటి రోడ్డు మాత్రం మారలేదు, అదే గతుకుల రోడ్డు, నిత్యం పంచర్లు అయ్యి రాత్రి వేళల్లో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరియు ఈ రోడ్ అంతా గతుకుల మాయం అవ్వడంతో వానలు స్లిప్పయి యాక్సిడెంట్ కూడా అవుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత కూడా ఈ రోడ్డు బాగవుతుందేమోనని రెండు గ్రామాల ప్రజలు అనుకున్నారు. కానీ ఈ రెండు గ్రామాల ప్రజల ఆశలు ఆడియాసాలయ్యాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాబట్టి వికారాబాద్ ఎమ్మెల్యే, మరియు అసెంబ్లీ స్పీకర్ గా నియామకం అయినటువంటి గడ్డం ప్రసాద్ చొరవ తీసుకొని ఈ రెండు గ్రామాల మధ్యలో బీటీ రోడ్డు వేయించి రెండు గ్రామాల ప్రజల సమస్యలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

## అలవి గాని హామీలతో కాంగ్రెస్ అరాచకం...ఇలాంటి పాలన కొనసాగితే తెలంగాణ రాష్ట్రం

## ఆగం: చింత ప్రభాకర్ సంగారెడ్డి ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు



**సత్యమేవ జయతే- సదాశివపేట్** సదాశివపేట పట్టణంలోని 16,24,వార్డుల్లో ప్రజా పాలన వార్డు సభ కార్యక్రమంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ పాల్గొన్నారు..అనంతరం 2018లో టి.యు.ఎఫ్.ఐ.డి.సి ఉత్తర్వుల సంఖ్య కొత్త పనుల 02.07.2018 "దివి" నుంచి మంజూరైన 5 కోట్ల నుంచి 2.85 కోట్లకు టెండర్ ప్రక్రియ పూర్తి అయింది...- ఇందులో నుంచి తో చేపట్టిన పనులను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.... సదాశివపేట బసవేశ్వర్ స్టాచు నుంచి అయ్యప్ప ఎస్ మార్ట్ సూపర్ మార్కెట్ వరకు రూ.30 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు... సదాశివపేట పట్టణంలోని 10వ వార్డులో రూ.48.50 లక్షలతో సిసి డ్రైన్ పనులను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు ప్రారంభించారు... ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు మాట్లాడుతూ...ఐ ప్రజాపాలన కాదు ప్రజా వ్యతిరేక పాలన...ప్రభుత్వ పథకాలు అసలైన అర్హులకు అందజేయాలి... -కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలకు ప్రజలు ఎదురు చుస్తున్నారు... ప్రభుత్వం ఏర్పాటు అయిన వంద రోజులో పథకాలు అమలు చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్...! ఇప్పటి వరకు పథకాలు అమలు కాలేదు... - హైదరాబాద్ నుంచి వచ్చిన లిస్టులో ఉన్నవారికి కాకుండా నిజమైన అర్హులకు పథకాలు అమలు చేయాలి...
రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారులను ఎంపిక పారదర్శకంగా ఉండాలి ... అక్కచెల్లమ్మలకు కెసిఆర్ ఇచ్చే లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పారు. ..తులం బంగారం సంగతి. .-మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఇస్తామన్న హామీ ఏమైంది... పింఛన్ డబ్బుల కోసంఅవ్వాతాతలకు ఎదురుచూపులు...కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వృద్ధుల పింఛన్లను రూ.4 వేలకు, దివ్యాంగులకు రూ.6వేలు ఇస్తామని చెప్పి మొఖం చాటేశారు...కార్యక్రమంలో లో మున్సిపాల్ చైర్ పర్సన్ అపర్ణ పటిల్, వైస్ చైర్మన్ చింత గోపాల్, నాయకులు శివరాజ్ పాటిల్, ఇంద్రమోహన్ గౌడ్, విద్యాసాగర్ రెడ్డి, చౌదరి ప్రకాష, కోడూరి అంజయ్య, సాతని శ్రీశైలం, మోబిన్, వీరేశం, సత్యం, మున్సిపల్ అధికారులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## గ్రామసభలో గరం గరం







**సత్యమేవ జయతే -సిర్గాపూర్** నారాయణఖేడ్ నియోజకవర్గం లోని సిర్గాపూర్ మండల కేంద్రంలో మరియు కల్హేర్ మండల కేంద్రంలో ఈరోజు నిర్వహించిన గ్రామసభలో అధికారులను ప్రజలు ప్రశ్నించారు మాకు ఇస్తామని చెప్పిన పథకాలు సరిగా అమలు కావడం లేదని అర్హులు కాని వారికి లభి చేకూర్చే విధంగా వ్యవహరిస్తున్నారని అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందజేయాలని అధికారులను నిలదీశారు. ప్రజలకు సమాధానం చెప్పలేక అధికారులు మధ్యలోనే గ్రామసభలో నుంచి వెళ్లిపోయారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలని అధికారులను కోరారు. ఎన్నికల అప్పుడు అందరికీ అందిస్తామని చెప్పి ఇప్పుడు కోతలు పెడుతున్న ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని ప్రజలు తెలిపారు.

## యుద్ధం ఆపి శాంతి చర్చలు జరపాలి



**సత్యమేవ జయతే - సూర్యాపేట** దండకారణ్యం ,ఛత్తీస్ గడ్ లో ఎన్కౌంటర్ ల పేరుతో ఆదివాసీలను మావోయిస్ట్ లు అంటూ ,ఆపరేషన్ కగార్ హోపేరుతోహోపందలాది మందినిహోకాల్చి చంపడం వెంటనే ఆపాలి,శాంతినిహో నెలకొల్పాలి,శాంతి చర్చలు జరపాలి అంటూ నేడు సూర్యాపేట కొత్త బస్టాండ్ సెంటర్లోహోప్రజాస్వామిక వాదులు ,ప్రజా సంఘాల ఐక్య వేదికహోద్వారా నిరసన ప్రదర్శన నిర్వహించారు.
ఈ కార్యక్రమంలోహో సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ లింగంపల్లి భద్రయ్య,హో బహుజన మహాసభ రాష్ట్ర నాయకులు నారబోయిన వెంకట్ యాదవ్ ,తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు నల్లెడ మాధవ రెడ్డి, సి యు సి కో కన్వేనర్ ఎస్కె . అబ్దుల్ కరీం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి దేవిడ్ కుమార్, గంటా నాగయ్య,కునుకుంట్ల సైదులు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, పేర్ల నాగయ్య ఒంటి కొమ్ము సంతోషి,శంకర్,ఎస్కె గులాం,మోహన్,అయితరాజు పద్మ, పి.డీ.ఎస్.ఎఫ్ అధ్యక్షులు అవుల నాగరాజు , సిపిఐ ఎంఎల్ రామచంద్రన్ జిల్లా కార్యదర్శి భాను ప్రసాద్ , సిపిఐ ఎంఎల్ సీపీ గ్రూప్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుద్ధ సత్యనారాయణ, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్, పి.డీ.ఎస్.యు సింహాద్రి, నర్సి రెడ్డి, మరియు వివిధ ఉపాధ్యాయ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకలు

## అంబేద్కర్ చిత్రపటం తప్పనిసరి

## దళిత సంఘాల నాయకులు

## మాసాయిపేట లక్ష్మణ్



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని దళిత సంఘాల నాయకులు మాసాయిపేట లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.... ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, యువజన సంఘాలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే గణతంత్ర వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని వారు డిమాండ్ చేశారు, గణతంత్ర వేడుకల్లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను మరవరాదని సూచించారు. కావున ప్రజా ప్రతినిధులు అధికారులు,వివిధ సంఘాల నాయకులు సహకరించాలని వారు కోరారు.

## రెండు వివిధ కేసులలో నిందుతునికి ఒక్కొక్క కేసులో ఆరు నెలల జైలు శిక్ష.



**సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల** దొంగతనం కేసులో మరియు పోలీసులమని బెదిరించిన రెండు కేసులలో నిందుతుడు అయిన అశోక్ అనే వ్యక్తికి ఒక్కొక్క కేసులో ఆరు నెలల జైలు శిక్షతో పాటు వంద రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమశ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ బుధవారం తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల సిఐ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సీఐ మాట్లాడుతు...తేది :-05.12.2015 రోజున సాయంత్రం సిరిసిల్ల పట్టణం బి.వై నగర్ కి చెందిన ఎం.భాస్కర్ అనే వ్యక్తి బైక్ పై రాజీవ్ నగర్ నుండి బి వై నగర్ వెళ్తుండగా ఎదురుగా వస్తున్న సిరిసిల్ల పట్టణం , సంజీవయ్య నగర్ కి చెందిన ఏలకుల అశోక్ అనే వ్యక్తి ఎం.భాస్కర్ వాహనానికి తగలాగా దాంతో అశోక్ , భాస్కర్ తో గొడవ పడుతూ నేను పోలీసును నా మోటార్ సైకిల్ గుద్దుతావురా మాకు 3000 రూపాయలు పైను కట్టమని భాస్కర్ ని బెదిరించాగా నిజమే పోలీస్ కావచ్చు అని నా వద్ద డబ్బుల్లేవని బ్రతిమలాడిన వదలకుండా బలవంతంగా అశోక్ అనే వ్యక్తి భాస్కర్ ఏటీఎం కార్డ్ తీసుకొని 3000 రూపాయలు డ్రా చేసుకున్నాడు కానీ కొద్దిసేపటి తరువాత అతను పోలీస్ కాదు వాన్ డ్రైవర్ అని తెలుసుకొని భాస్కర్ అనే వ్యక్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగాకేసు నమోదు చేసి విచారణ అనంతరం విచారణ అధికారి. బి శ్రీనివాస్ ఎస్ ఐ గారుకోర్టులో ప్రవేశపెట్టడం జరిగింది.మరొక కేసులో.తేదీ 16.01.2020 రోజున రాత్రి సమయంలో ఎవరో ఒక గుర్తు తెలియని వ్యక్తి గౌరవ కోర్టు ఆవరణలో గల నివాస గృహాల వద్ద అనుమానాస్పదంగా ఒక వ్యక్తి తిరుగుచున్నాడు అన్న సమాచారం రాగా నేను మరియు కోర్ట్ డ్యూటీ రమేష్ లము కలసి కోర్టు వద్దకు వెళ్లి చీకట్లో నిర్మాణంలో ఉన్న క్వా ర్టర్లో సామానులు దొంగిలించే ప్రయత్నంచేయుచున్న వ్యక్తిని పట్టుకొని వివరాలు తెలుసుకొనగా తన పేరు యాలకుల అశోక్ %౦/శీ% కనుకయ్య సిరిసిల్ల అని తెలిపి ఈరోజు కోర్టు బందు ఉంది కాబట్టి ఏదైనా దొంగతనం చేయాలన్న ఉద్దేశంతో చీకట్లో దొంగతనం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు చెప్పినాడు.అతనిని పట్టుకొని పోలీసు స్టేషన్లలో పిర్యాదు చేయగా విచారణ అనంతరం విచారణ అధికారి బి.శ్రీనివాస్ మరియు మరొక కేసులో సుదీర్ రావు గారు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసినారు సి యం ఎస్ , ఎస్. ఐ. రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేష్ , ఏడు(07) మంది సాక్షులను ప్రవేశపెట్టినారు. ప్రాసిక్యుశన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలుముల సందీప్ వాదించగా కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ఏ.ప్రవీణ్ గారు నేరస్తుడు అయిన పుదరి యాలకుల అశోక్ కు ఒక్కొక్క కేసులో ఆరు నెలల(6) కఠిన కారాగార జైలు శిక్ష తో పాటు వంద రూపాయల జరిమానా విదించడం జరిగిందని సి.ఐ తెలిపారు...

## జోగిపేట మూడో వార్డులో నిన్న "మృతి చెందినముదిరాజ్ కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం"



**సత్యమే జయతే జోగిపేట**
సంగారెడ్డి జిల్లా:-జోగిపేట పట్టణంలో ముదిరాజ్ సంఘంకు చెందిన గట్టు కింది యాదయ్య కుమారుడు గట్టుకింది చిన్న నిన్న ఉదయం: సమయంలో స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న జోగిపేట పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు "పట్లూరి శివశేఖర్"అన్నగారిఆదేశానుసారం మృతి చెందిన గట్టు కింది చిన్న ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు మూడో వార్డు ఉల్వాల మాధవి వెంకటేష్ వారి సభ్యులకు రూ 5000/-ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అతనిమృతికి ముదిరాజ్ సంఘం ప్రక్షాన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ..ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నాం...
ఈ కార్యక్రమంలో:-ఉల్వాల వెంకటేష్ తదితర ముదిరాజ్ బంధువులు కాలనీ కి చెందిన పెద్దలు,మహిళా సోదరీమణులు పాల్గొనడం జరిగింది

సత్యమేవ జయతే



# ఆడపిల్లల భవిష్యత్తుకు.. ప్రభుత్వం తీసుకొచ్చిన 5 పథకాలు..



**సత్యమేవ జయతే** -కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ 5 పథకాలు బాలికల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉపయోగపడతాయి. మరి, ఈ పథకాలు ఏమిటి? వాటి వల్ల ఆడపిల్లలు ఎలాంటి ప్రయోజనాలు పొందవచ్చో తెలుసుకోండి.. బాలికా శిశు దినోత్సవం 2025: ఈ రోజు జాతీయ బాలికా దినోత్సవం. 2008 సంవత్సరంలో భారత ప్రభుత్వ మహిళా, శిశు అభివృద్ధి ఆడపిల్లలను ప్రోత్సహించడానికి ఈ దినోత్సవాన్ని నిర్వహించింది. అప్పటి నుంచి దేశవ్యాప్తంగా ఏటా జాతీయ బాలికల శిశు దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. బాలికల హక్కులు, ఆరోగ్యం, విద్య, వారి భద్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బాలికల కోసం భారత ప్రభుత్వం అమలు చేస్తున్న ఐదు ప్రయోజనకరమైన పథకాల గురించి ఇక్కడ వివరిస్తున్నాం. పథకాల పేర్లు, కలిగే ప్రయోజనాలు, ఎలా పొందాలని అన్న అంశాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. బాలికల కోసం భారత ప్రభుత్వం అమలు చేస్తున్న 5 పథకాలు..

**బేటీ బచావో బేటీ పఢావో పథకం**

బాలికల లింగ నిష్పత్తిని పెంచడానికి, బాలికల హక్కుల గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారు సమాజంలో సమాన భాగస్వామ్యం పొందడానికి భారత ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. 2015లో హర్యానాలో ప్రధాని నరేంద్ర మోదీ బేటీ బచావో బేటీ పడావో పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం దేశవ్యాప్తంగా ఉన్న బాలికలందరికీ వర్తిస్తుంది. బేటీ బచావో బేటీ పడావో పథకం కింద బాలికలకు చదువుపై అవగాహన కల్పిస్తారు. ఆడపిల్లల భ్రూణహత్యల నివారణకు కూడా ఈ పథకం ఎంతగానో దోహదపడింది.

**సుకన్య సమృద్ధి యోజన**

భారత ప్రభుత్వం 2015 సంవత్సరంలో బేటీ బచావో బేటీ పఢావో పథకాన్ని ప్రారంభించింది. దీని కింద ఆడపిల్లల భవిష్యత్తును మెరుగుపరిచేందుకు ప్రభుత్వం మరో పొదుపు పథకాన్ని కూడా ప్రారంభించింది. ఈ పథకం కింద బాలిక తల్లిదండ్రులు లేదా సంరక్షకులు 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న బాలికల కోసం బ్యాంకు ఖాతాను తెరుస్తారు. ఇందులో డిపాజిట్ చేసిన మొత్తానికి మంచి వడ్డీ లభిస్తుంది. దీని వల్ల ఆడపిల్లల పెళ్లికి, ఉన్నత చదువుల కోసం మంచి ఫండ్ సేకరించవచ్చు.

**కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల పథకం**

ఈ పథకాన్ని భారత ప్రభుత్వం 1997లో ప్రారంభించింది. గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో బాలికల విద్యను ప్రోత్సహించడమే ఈ పథకం ఉద్దేశం. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల పథకం కింద ప్రభుత్వ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు బాలికలకు ఉచిత రెసిడెన్షియల్ విద్యను అందిస్తారు. ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మైనారిటీ వర్గాల బాలికలకు ప్రయోజనాలు దక్కుతాయి.

**బాలికల సమృద్ధి యోజన**

ఈ పథకాన్ని భారత ప్రభుత్వం 2004లో ప్రారంభించింది. బాలికలను సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ఈ పథకం లక్ష్యం. ఆడపిల్లలకు ఈ పథకం కింద ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుంది. అంతే కాకుండా చదువుకునే సమయంలో తరగతుల్లో ఉత్తీర్ణత సాధించిన తర్వాత కూడా బాలికలకు ప్రోత్సాహకంగా నగదు అందజేస్తున్నారు.

**ఉచిత సైకిల్ పథకం**

ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నేరుగా అమలు చేయలేదు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో ఇది వర్తిస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు ఈ పథకం కింద ప్రభుత్వం ఉచితంగా సైకిళ్లను అందజేస్తుంది. తద్వారా వారు పాఠశాలకు వెళ్లే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన అవసరం లేదు.

# ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలి

## - టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి




**సత్యమేవ జయతే- సంగారెడ్డి** సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే,సారథ్యం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారి నేతృత్వంలో ఈ రోజు సంగారెడ్డి పట్టణం లో వార్డ్ నెంబర్ 27,28,11,13 వార్డులలో సభల నిర్వహణ పర్యవేక్షించిన టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి గారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరుహులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి అన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నెలబెట్టుకుంది అన్నారు. కొత్త రేషన్ కార్డ్ లు ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తు కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మళ్ళీ ఒక్క అవకాశం ఇచ్చిందన్నారు. ఇది నిరంతర ప్రక్రియ ఇక్కడ దరఖాస్తు చేసుకొని వారి కోసం మున్సిపల్ ఆఫీస్ లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు కూన సంతోష్, మహేష్, ప్రదీప్, శశి, తులసిరామ్, మణికరెడ్డి, దయాకర్ రెడ్డి,మహేందర్ రెడ్డి విజయ్, రాజు,కౌన్సిలర్ ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# దేవరంపల్లి గ్రామంలో నూతన సిసి రోడ్లు వేయడంతో దెబ్బతిన్న మిషన్ భగీరథ పైప్ లైన్లు

**దేవరంపల్లి గ్రామంలో నూతన సిసి రోడ్లు వేయడంతో దెబ్బతిన్న మిషన్ భగీరథ పైప్ లైన్లు**

**దీంతో గ్రామానికి నిలిచిపోయిన మిషన్ భగీరథ వాటర్**

**-గ్రామస్తుల ఫిర్యాదు తో**

**వెంటనే పైప్లైన్లు రిపేర్ చేయించి గ్రామానికి మళ్లీ వాటర్ సప్లై అందించిన మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై. మహేందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి అంబాటి బాలరాజ్**





**సత్యమేవ జయతే- మోమిన్ పెట్** వికారాబాద్ జిల్లా మోమిన్పేట్ మండలం దేవరంపల్లి గ్రామంలో గురువారం సిసి రోడ్డు పనులు ప్రారంభించి సిసి రోడ్లు వేయడం జరిగింది. దీంతో రోడ్డు పక్కన ఉన్న రోడ్డు కిందన ఉన్నటువంటి మిషన్ భగీరథ పైప్ లైన్లు దెబ్బతిని గ్రామానికి వాటర్ సప్లై ఆగిపోయింది. దీంతో దేవరంపల్లి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనంతరం ఈ సమస్యను మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై .మహేందర్ రెడ్డి, మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి అంబాటి బాలరాజ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే వీరిద్దరూ స్పందించి గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని తెలిపి వెంటనే పైప్ లైన్లు అన్నిటిని రిపేర్ చేయించి మళ్లి గ్రామానికి యధావిధిగా వాటర్ సప్లై అందించారు. దీనికి గ్రామస్తులు వీరిద్దరికీ అభినందనలు తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా స్పందించి ఆ సమస్యలను పరిష్కరిస్తున్న మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై. మహేందర్ రెడ్డి పట్ల గ్రామస్తులు ఇప్పుడున్న సమాజంలో ఇలాంటి నాయకుడు కావాలని కోరుతున్నారు. ఈ పైపులైన్ రిపేర్ చేసిన వారిలో దేవరంపల్లి విలేజ్ కమిటీ అధ్యక్షులు బందయ్యా, గ్రామస్తులు కావాలి అబ్రహం, కావాలి శేఖర్ లు వీరందరూ కలిసి పైప్ లైన్ల కలెక్షన్లన్నిటిని సరి చేయడంతో వీరిని గ్రామస్తులు పలువురు అందరూ అభినందిస్తున్నారు.

# విద్యార్థులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**సత్యమేవజయతేనారాయణఖేడ్**నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామంలో అంగన్వాడి భవనంలో పైకప్పు కూలి విద్యార్థులకు తీవ్ర గాయాలు కావడంతో వారిని ఆసుపత్రిలో పరామర్శించి భవనాన్ని సందర్శించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ సర్పంచులు సంగప్ప, వెంకటేశం,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండా,మండల పార్టీ యువత అధ్యక్షులు మచేందర్, బూరుగుపల్లి సత్తి, అంబాదాస్, మచ్చుకూరి అల్లం, లక్ష్మణ్, రామా గౌడ్, దుర్గ గౌడ్, బేతయ్య, సత్తయ్య, ప్రశాంత్ సాగర్ తదితరులు ఉన్నారు.

# అంగన్వాడి పైకప్పు కూలిన ఘటనకు భాద్యులు చేస్తు ఖేడ్ సిడిపీఓ ,టీచర్ సస్పెన్షన్ చేసిన కలెక్టర్



**సత్యమేవజయతే నారాయణఖేడ్** నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామంలో అంగన్వాడి భవనంలో పైకప్పు కూలి 5 గురు విద్యార్థులకు తీవ్ర గాయాలు కావడంతో వారిని ఆసుపత్రిలో పరామర్శించిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆ తర్వాత అధికారుల ద్వార నివేదిక తెప్పించుకొని అందుకు భాధ్యులుగా చేస్తు ఖేడ్ ఇంచార్జీ సీడీపీఓ సుజాత, అంగన్వాడి టీచర్ అంబికలను సస్పెన్షన్ చేస్తు ఉత్తర్వులు ఇచ్చారు.అలాగే జిల్లాలో ప్రమాదకరంగా ఉన్న భవనాల సమాచారం అందించాలని అధికారులను సూచించారు.

# కొత్త కంపెనీల సంగతి దేవుడెరుగు, ఉన్న కంపెనీలు పోకుండా చూడండి!

## -మాజీ ఐటి శాఖ మంత్రి, ప్రస్తుత సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్



**సత్యమేవ జయతే -హైదరాబాద్** హైదరాబాద్ నగరం ఒక్కటే కాకుండా తెలంగాణలోని అన్ని ద్వితీయ శ్రేణి నగరాలకు కూడా ఐటీ రంగాన్ని విస్తరించాలనే ఉద్దేశంతో సుమారు ఎనిమిది ఐటీ హబ్‌లను ఏర్పాటు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం.కానీ, కాంగ్రెస్ రాగానే మంచిగా నడుస్తున్న ఆ ఐటీ హబ్‌లు ఒక్కొక్కటిగా పట్టాలు తప్పుతున్నాయి. విద్యుత్, ఇంటర్నెట్ బిల్లులు కూడా కట్టని దుస్థితికి చేరుకున్నాయి. ఫలితంగా కంపెనీలు మూతపడుతున్నాయి. గత ప్రభుత్వం మీద కోపంతో ఇలాంటి దుశ్చర్యలు మానండి. తెలంగాణ యువతకు ఉద్యోగాలు కల్పించే సదుద్దేశంతో నెలకొల్పిన ఈ ఐటీ హబ్‌లను సక్రమంగా నడపాలని కోరుతున్నాను.








**సత్యమేవజయతే మనూర్ నారాయణ ఖేడ్** ఈ రోజు prtu ts డైరీలను మానూర్ మండలం లో ఎంపిడిఓ.meo మనూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు zphs మనూరు ప్రధానోపాధ్యాయులు లకు అందించనైనది అని prtu మనూరు మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి అన్నారు..ఈ కార్యక్రమంలో prtu మనూరు మండల ప్రధానకార్యదర్శి సర్దార్ మరియు prtu జిల్లా ఉపాధ్యక్షులు విఠల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అన్నోన్ ప్రాపర్టీ కింద సిద్దిపేట జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలలో (172) మోటార్ సైకిళ్ళు, (02) ఆటోలు, (03) నాలుగు చక్రాల వాహనాలు (మొత్తం 177) వాహనాలపై జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లలో 106 బి ఎన్ ఎస్ ఎస్ లో కేసులు నమోదు చేశారు వాహనాలు మొత్తం సిద్దిపేట/ పెద్ద కోడూరు గ్రామ శివారులో ఉన్న సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉంచారు నుండి 6 నెలల లోపు ఎవరైనా వాహనదారులు వాహనాలను గుర్తించినట్లయితే డాక్యుమెంట్స్/ పత్రాలు (వర్జినల్ తీసుకొని) సిఏఆర్ హెడ్ క్వార్టర్ కు వచ్చి అధికారులకు చూపించి వాహనాలు తీసుకొని వెళ్ళవచ్చు. 6 నెలల తర్వాత పై వాహనాల గురించి ఎవరు రాకపోయినాచొ అన్నోన్ ప్రాపర్టీగా పరిగణించి వేలం వేయడం జరుగుతుందిలి

పై వాహనాలు అందుబాటులో ఉన్న స్థలం: సిద్దిపేట/ పెద్ద కోడూరు గ్రామ శివారులో ఉన్న సిఏఆర్ హెడ్ క్వార్టర్ లోపోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ,ఇందుమూలముగా సిద్దిపేట జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ వివిధ పోలీస్ స్టేషన్లు పరిధిలల్లో అన్నోన్ (%ఖఅఎశ్రీఖఙఅఎవస/ూఆఖ్రఅసశీఅవస ఎవష్ట్రఙఅఎశ్రీవం% ) వివిధ రకములైన మోటార్ సైకిల్లు 172 ఆటోలు 02, నాలుగు చక్రాల వాహనాలు 03, మొత్తం (177) వాహనాలపై 106 బి ఎన్ ఎస్ ఎస్ కేసులు నమోదు చేసి సిద్దిపేట సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉంచడం జరిగింది ఈ రోజు నుండి 6 నెలల వరకూ సంబంధిత వాహన యజమానులు ఎవరైనా ఉంటే వాహన డాక్యుమెంట్లు చూపించుకుని వాహనాలను తీసుకొని వెళ్లవచ్చుని తెలియపరుస్తున్నాము.

☞ 6 నెలల తరువాత వాహనాల గురించి ఎవరూ రాకపోయినాచో అన్నోన్ ప్రాపర్టీ గా పరిగణించి సిద్దిపేట సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో ఉంచిన వాహనాలను ప్రభుత్వ రూల్స్ ప్రకారం వేలం వేయడం జరుగుతుంది.

పై వాహనాల విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే ఈ క్రింది పోలీస్ అధికారుల నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించగలరు.

☞ వెంకటేశం ఏఆర్ ఎస్ఐ/9440504908,,
☞ విజయ్ కిరణ్ కానిస్టేబుల్/ 9550936373,,
☞ సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ/8712667402
☞ రిజర్వ్ ఇన్స్పెక్టర్ (ఎంటిఓ) దరణి కుమార్ 8712667415

## హనుమకొండ జిల్లాలో క్రీడాభివృద్ధికి చర్యలు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సత్యమేవ జయతే ఉమ్మడి వరంగల్ జిల్లా** హనుమకొండ జిల్లాలో క్రీడాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్లో క్రీడల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వరంగల్ మున్సిపల్ మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ డివైఎస్ఓ గుగులోత్ అశోక్ కుమార్, వివిధ క్రీడా సంఘాల నాయకులతో క్రీడాబివృద్ధిపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎన్ఎస్ లోని బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం, జిమ్నాస్టిక్ హాల్, స్విమ్మింగ్ పూల్ రిపేరింగ్ పనులు, మౌలికవస్తులపై చర్చించారు. అలాగే కొత్తగా నిర్మిస్తున్న రెజ్లింగ్ హాల్, కబడ్డీ హాల్ పనులపై సమీక్షించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో జేఎన్ఎస్ లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని చర్చించారు. అలాగే మున్సిపల్, కుడా ఆధ్వర్యంలో జరుగుతున్న పనులపై సమీక్షించారు. క్రీడా అవసరాలు కావాల్సిన ఫండ్స్ తీసుకురావడానికి కావలసిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వరదరాజేశ్వరరావు, సారంగపాణి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ రమేష్ రెడ్డి, కుడా అధికారులు, ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

### కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ ఎమ్మెల్యే



**సత్యమేవజయతే నారాయణఖేడ్** కంగ్టీ మండల కేంద్రము లో నాక్ ఫెడ్ ఆధ్వర్యం లో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎంపీ,ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం అని అన్నారు అలాగే రైతులకు మా ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటాం అని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో వారితో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు కంగ్టీ మండల గ్రామ రైతులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

### ఎంగేజ్మెంట్ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్ గారు

**సత్యమేవ జయతే మనూర్ మండలం.. నారాయణ ఖేడ్**



నారాయణఖేడ్ నియోజకవర్గం మనూరు మండలం షెల్గిర గ్రామానికి చెందిన ప్రశాంత్ ఎంగేజ్మెంట్ వేడుకలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్ గారు పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారితో నారాయణఖేడ్ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాలిపటెల్ శివకాంత్,మనూర్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగమేష్ పాటిల్,నారాయణఖేడ్ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సోఫీ రెహమాన్, సిర్గాపూర్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేష్ చారి, సాయిచరణ్,కాలేదు తదితరులు పాల్గొన్నారు

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటర్ దినోత్సవం









సత్యమేవజయతేనారాయణఖేడ్నారాయణ ఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు మరియు రంగవల్లి పోటీలు నిర్వహించడం జరిగింది ఆ తర్వాత గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఓటు ప్రాముఖ్యత గురించి ఉపన్యాసం పోటీలు కూడా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అమృత్ 2.0 మంచినీటి సరఫరా పథకాన్ని శంకుస్థాపించిన జిల్లా కలెక్టర్





**సత్యమేవజయతే నారాయణఖేడ్** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న జర్నలిస్ట్ కాలనీలో అమృత్ 2.0 పథకము ద్వారా 13 కోట్ల 50 లక్షల రూపాయల నిధులతో మంచినీటి సరఫరా పథకాన్ని శంకుస్థాపించిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతు వేసవి కాలంలో ఎలాంటి ఎద్దడి సమస్య రాకుండ చూడాలని అధికారులను ఆదేశించారు ఆ తర్వాత ఎంపీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ పట్టణంలోనీ ప్రజలకు తాగు నీటి సమస్యను తీర్చాలని ఉద్దేశంతో అమృత్ 2.0 పథకము ద్వారా 13 కోట్ల 50 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేయించి మంచి నీటినీ పట్టణ ప్రజలకు అందజేస్తున్నామని అన్నారు గత ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుతో వేలకోట్ల రూపాయలను కమిషన్లను దండుకుంది కానీ ఎక్కడ కూడా సరిగ్గా నీరు అందివ్వలేకపోవడం సిగ్గు చేటు అలాగే గ్రామాలలో మరియు తండాలలో కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన నీటీ సమస్య ఉంది కావున ఇట్టి విషయాన్ని గమనించిన మా ప్రభుత్వం ఎక్కడా కూడా నీటి సమస్య ఉండకూడదని తగు చర్యలు చేపడుతున్నం అని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ మరియు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్,వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మరియు కౌన్సిలర్లు వివేకానంద,రాజేష్ చౌహాన్, హన్మ%శీ%డ్లు,సద్దాం, రామకృష్ణ,నర్సింలు,మాజిద్, మండల అధ్యక్షులు తాహేర్ ,వినోద్ పాటిల్,మాజీ ఎంపిటిసిలు రమేష్ చౌహాన్, పండరి రెడ్డి, ముంతాజ్ సెట్ మొహినోద్దీన్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు ఖేడ్ శాసనసభ్యులు





**సత్యమేవజయతేబినారాయణఖేడ్** కంగ్టీ మండలం మరియు గ్రామం లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి ప్రజాపాలన గ్రామసభలలో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

అనంతరం ఎంపీ,ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ పేదల పక్షాన ఉండే పార్టీ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మరియు ఇందిరా ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు, రైతు భరోసా వంటి పథకాలను తెచ్చి పేదలకు అందిస్తున్నామని అన్నారు గత పది సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వకుండా ప్రభుత్వం ప్రజలను ఇబ్బంది పెట్టడం జరిగింది ప్రభుత్వ ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ చేయడం జరిగింది ఎప్పుడో కొంత మంది రైతులకు కొన్ని కొన్ని చిన్న సాంకేతిక సమస్యల వలన మరియు గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వనందుకు గాను రుణమాఫీ జరగలేదని అప్పుడు అర్హులైన రైతులను గుర్తించి వారికి కూడా రుణమాఫీ అయ్యేవిధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు

ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల ఎమ్మార్వో,గ్రామ ప్రత్యేక అధికారులు మరియు నాగనాథ్ సార్, మాజీ జడ్పీటీసి సర్దార్ నాయక్, మాజీ ఎంపీపి దామ నాగన్న, పందరీనాథ్ పాటిల్,కరీం డాక్టర్,పీఎసీయస్ ఛైర్మెన్ మారుతి రెడ్డి,ప్రకాష్ రాథోడ్,మాజీ ఎంపీటీసీ విఠల్ రెడ్డి,మాజీ సర్పంచ్ పల్లవి పరుశురాం,చందర్ రెడ్డి,మాధవ్ రావు పాటిల్, కుర్తే శ్రీనివాస్ రెడ్డి,విఠల్,మాణిక్ రావు,డేవిడ్,మనోజ్ పాటిల్, సిద్దేశ్వర్ దేవాలయ చైర్మన్ వెంకన్న కంగ్టీ గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిజైన్ల లోపమే మేడిగడ్డకు శాపం

**ఘోష్ కమిషన్ ఎదుట**

**ఎల్ అండ్ టి హైడల్ ప్రాజెక్టు ఉపాధ్యక్షుడు వెల్లడి**

**నీటిపారుదలశాఖ రివైజ్డ్ డిజైన్లు ఇవ్వలేదు నాలుగేళ్లలో తీవ్రత పెరిగి బ్యారేజీ కుంగింది :**

**ఎల్ అండ్ టి ప్రాజెక్టు డైరెక్టర్ వాంగ్మూలం**



హైదరాబాద్ : మేడిగడ్డ బ్యారేజ్‌ను నిర్మించిన ఎల్ అండ్ సంస్థ ప్రతినిధులు ముగ్గురు శుక్రవారం జస్టిస్ పీసీ ఘోష్ కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరయ్యారు. ఈ సందర్భంగా మేడిగడ్డ బ్యారేజిలో ఏడో బ్లాక్ కుంగడానికి దారితీసిన పరిస్థితులపై ఎల్ అండ్ టి ప్రతినిధులపై కమిషన్ ప్రశ్నలు సంధించింది. ఈ సందర్భంగా సెకనుకు 6 మీటర్ల వేగం(షూటింగ్ వెలాసిటీ)తో బ్యారేజ్ గేట్ల నుంచి వరద బయటకి దూకి దిగువన నేలను తాకుతుందనే అంచనాలతో సీడీవో విభాగం డిజైన్లను రూపొందించగా, వాస్తవ వేగం సెకనుకు ఏకంగా 16 మీటర్లు ఉందని ఐఐటీ రూర్కీ నిర్వహించిన అధ్యయనంలో తేలిందని ఎల్ అండ్ టీ హైడల్ ప్రాజెక్టు విభాగం ఉపాధ్యక్షుడు ఎస్.సురేష్‌కుమార్ కాళేశ్వరం కమిషన్ ముందు స్పష్టం చేశారు. బ్యారేజ్ డిజైన్లపై సమీక్ష నిర్వహించి లోపాలున్నట్లుగా ఐఐటీ రూర్కీ తేల్చిందని ఆయన తెలిపారు. మేడిగడ్డ బ్యారేజ్‌ను తొలిసారిగా 2019లో నీటితో నింపగా, అదే ఏడాది బ్యారేజ్‌కు భారీ నష్టం జరిగిందని ఎల్ అండ్ టీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంవీ రామకృష్ణా రాజు వెల్లడించారు.

వరదలు తగ్గినాక గేట్లను దించి పరిశీలించగా బ్యారేజ్ దిగువన సీసీ బ్లాకులు కొట్టుకుపోయి అప్రాన్ పూర్తిగా ధ్వంసమైనట్లు గుర్తించి నీటిపారుదల శాఖకు తాము నివేదిక ఇచ్చామన్నారు. బ్యారేజ్‌లో ఉన్న లోపాలు సరిదిద్దేందుకు రివైజ్డ్ డిజైన్లు, డ్రాయింగ్స్‌ను నీటిపారుదల శాఖ తమకు అందించలేపోయిందని వెల్లడించారు. దాంతో సమస్య తీవ్రత పెరిగి 2023 అక్టోబర్ 21న 7వ బ్యారేజ్ కుంగిపోయిందని ఆయన తెలిపారు. నిర్మాణం పూర్తి అయిన తర్వాత బ్యారేజ్‌ను వరుసగా ఐదేండ్ల పాటు పూర్తిస్థాయిలో నీటితో పూర్తిగా నింపి ఉంచడం వల్ల నిబంధనల ప్రకారం వర్షాకాలానికి ముందు, ఆతర్వాత తనిఖీలు నిర్వహించేందుకు అవకాశం కూడా లేకుండాపోయిందని వివరించారు. మేడిగడ్డతో పాటు ఇతర బ్యారేజ్ లకు 2019లో ఒకే తరహా సమస్యలు ఉత్పన్నమైనప్పుడు నీటిపారుదల శాఖలోని సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్(సీడీఓ) డిజైన్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ ఇంజనీరింగ్ రిసెర్చ్ ల్యాబొరేటరీస్(టీఎస్ఈఆర్ఎల్)తో మళ్లీ మోడల్ స్టడీస్ నిర్వహించాలని క్షేత్ర స్థాయిలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తనపై అధికారులకు లేఖ రాశారు.

మేడిగడ్డతో పాటు ఇతర బ్యారేజ్‌లకు జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు 2020 జూన్‌లో సెంట్రల్ వాటర్ పవర్ రిసెర్చ్ స్టేషన్(సీడబ్ల్యూపీఆర్ఎస్) నిపుణులు, సీడీఓ ఇంజనీర్లు క్షేత్ర స్థాయిలో సందర్శించి పరీక్షించారు. బ్యారేజ్ నుంచి విడుదలయ్యే వరద ప్రవాహ వేగాన్ని(షూటింగ్ వెలాసిటీ) తగ్గించే వేర్వేరు ప్రత్యామ్నాయాలతో టీఎస్ఈఆర్ఎల్‌తో కలిసి సీడీఓ బృందం మోడల్ స్టడీస్ నిర్వహించింది. బ్యారేజ్ కు రక్షణ కల్పించేందుకు గాను ఎనర్జీ డిస్సిపేషన్ పనులకు సంబంధించిన డిజైన్లను రూపొందించాలని 2020 ఫిబ్రవరిలో నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ ఆ శాఖ సీడీఓను ఆదేశించారు. టీఎస్ఈఆర్ఎల్ నిర్వహించిన 2డీ మోడల్ స్టడీస్ ఆధారంగా బ్యారేజ్ దిగువన తగిన రీతిలో ఎనర్జీ డిస్సిపేషన్ ఏర్పాట్లను చేసేందుకు డిజైన్లను అందించాలని 2021 మార్చిలో ఈఎన్‌సీకి మళ్లీ ఎస్ఈ లేఖ రాశారు. రిటైర్డ్ ఈఎన్‌సీలతో కూడిన నిపుణుల కమిటీ 2022 మార్చిలో మేడిగడ్డతో పాటు ఇతర బ్యారేజ్‌ను సందర్శించి షూటింగ్ వెలాసిటీని తగ్గించాల్సిన అవసరముందని తెలిపారని, అయినా రివైజ్డ్ డిజైన్లు అందించకపోవడంతో బ్యారేజ్ కుంగింది అని ఎల్ అండ్ టీ ప్రాజెక్ట్ మేనేజర్ ఎంవీ రామకృష్ణా రాజు వివరంగా వెల్లడించారు.

దాంతో నీటిపారుదల శాఖ ఇచ్చిన డిజైన్లు, డ్రాయింగ్స్ సరైనవేనా ? అని పరీక్షించాల్సిన బాధ్యత మీకు లేదా ? అని కమిషన్ ఆయన్ను ప్రశ్నించగా, పీస్ రేటు కాంట్రాక్టు విధానంలో పనులు దక్కించుకున్న తమకు డిజైన్ల తయారీతో సంబంధం ఉండదని స్పష్టం చేశారు. ఆ డిజైన్లతో బ్యారేజ్ ను నిర్మించగలమా? లేదా? అన్న అంశాన్ని మాత్రం పరిశీలించినట్లు ఆయన వెల్లడించారు. గడువులోగా పూర్తి చేయాలని ఒత్తిడి ఉన్నా నాణ్యతలో రాజీపడలేదన్నారు. బరాజ్ నుంచి తొంబై వరకు కాంక్రీట్ నమూనాలకు విజిలెన్స్ విభాగం సేకరించి నాణ్యత పరీక్షలు నిర్వహిస్తే ప్రమాణాలకు మించిన నాణ్యత ఉన్నట్టు తేలిందని ఆయన చెప్పారు.

**లోపాలపై 'ఎల్ అండ్ టీ' మాజీ ఉద్యోగి లేఖ**

మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణంలో తప్పులు జరిగినట్టు కమిషన్‌లో అఫిడవిట్ దాఖలు చేసిన ఎల్ అండ్ టీ మాజీ ఉద్యోగి అమర్‌పాల్ సింగ్ వ్యవహారంపై స్పందించేందుకు ఎంవీ రామకృష్ణా రాజు నిరాకరించారు. లోపాలకు సంబంధించి సంస్థ అంతర్గత మెయిల్స్‌ను అమర్‌పాల్ సింగ్ ఆధారాలుగా సమర్పించినట్టు ఈ సందర్భంగా కమిషన్ గుర్తు చేసింది. అనధికారంగా సేకరించిన ఈ లేఖలను సాక్ష్యంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. అమర్‌పాల్ తొలుత ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో సంస్థ తరఫున పాల్గొన్నారని ఎల్ అండ్ టీ ప్రాజెక్ట్ మేనేజర్ ఎంవీ రామకృష్ణా రాజు కమిషన్‌కు తెలిపారు.

**ముందే హెచ్చరించిన ఐఐటీ ప్రొఫెసర్**

నిపుణుడు, ప్రొఫెసర్ రామరాజు బ్యారేజ్‌ను సందర్శించి 2022 వర్షాకానికి ముందే షూటింగ్ వెలాసిటీని తగ్గించే ఏర్పాట్లను తక్షణమే చేయాలని, లేకుంటే బ్యారేజ్ దెబ్బతింటుందని హెచ్చరించారని ఎల్ అండ్ టీ డీజీఎం రజనీష్ పి.చౌహాన్ తెలిపారు. బ్యారేజ్‌లో లోపాలను సరిదిద్దకపోవడంతో క్రమంగా తీవ్రత పెరిగి బ్యారేజ్ కుంగిందన్నారు. కుంగిపోయిన ఏడో బ్లాక్‌కు మరమ్మతులు సాధ్యం కాదని, పూర్తిగా దానిని తిరిగి నిర్మించక తప్పదని ఆయన అభిప్రాయపడ్డారు. నిర్మాణ సమయంలో బ్యారేజ్ డిజైన్లలో లోపం ఉన్నట్లుగా తమకు కనిపించలేదని కమిషన్ అడిగిన ప్రశ్నకు రజనీష్ చౌహాన్ బదులిచ్చారు.

## ఎడిటోరియల్

# అదే దూకుడు.. అదే తెంపరితనం!



దూకుడుతనానికీ, దుందుడుకు స్వభావానికి డొనాల్డ్ ట్రంప్ పెట్టింది పేరు. అలా ఉండటమే తనకు రెండోసారి అధ్యక్ష పదవిని కట్టబెట్టిందని ఆయన ప్రగాఢంగా విశ్వసిస్తారు కూడా. 'మీరు సమర్థవంతమైన నాయకుడిగా ఎదగడానికి కారణమేమిటి?' అని తాజాగా ఓ విలేఖరి అడిగిన ప్రశ్నకు 'నేను క్రేజీగా ఉండటమే'నంటూ ఆయన ఇచ్చిన సమాధానమే ఇందుకు ఉదాహరణ. అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసీచేయగానే ట్రంప్ తనదైన శైలిలో నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టారు. అందులో ఒకటి- పారిస్ ఒప్పందం నుంచి మళ్లీ బయటకు రావడం. పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడతానంటూ తొలి రోజు ప్రసంగంలో దేశ ప్రజలకు హామీ ఇచ్చిన ట్రంప్.. భూతాపానికి ముకుతాడు వేసేందుకు 190కి పైగా దేశాలు ఒక్కతాటిపైకి వచ్చి కుదుర్చుకున్న ఒడంబడికనుంచి వైదొలగడం ఎలాంటి సంకేతాలనిస్తుంది? అమెరికాకు తొలిసారి అధ్యక్షుడయ్యాక ట్రంప్ ఈ ఒప్పందంనుంచి వైదొలగడంతో ప్రపంచ దేశాలన్నీ ఆందోళన వెలిబుచ్చాయి.

కీలకమైన పారిస్ ఒప్పందం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకున్న బైడెన్, తాను అధికారంలోకి వచ్చాక 2021లో మళ్లీ ఒప్పందంలో అమెరికాను చేర్చారు. తాను పట్టిన కుందేటికి మూడేకాళ్లు అని నిర్ద్వంద్వంగా, నిస్సంకోచంగా వాదించే ట్రంప్ మళ్లీ అధ్యక్షుడు కాగానే ఈ ఒప్పందాన్ని కాలరాచేందుకు ఉద్యుక్తుడయ్యారు. అంతేకాదు, కొవిడ్ వ్యాప్తి సమయంలో బాధ్యతారహితంగా ప్రవర్తించిందనే ఆగ్రహంతో ప్రపంచ ఆరోగ్య సంస్థనుంచి కూడా వైదొలగుతూ ఆయన నిర్ణయం తీసుకోవడం తెంపరితనం కాక మరేమిటి? కృత్రిమ మేధ విస్తరిస్తే మనవాళి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్న ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని, బైడెన్ ప్రభుత్వం దీని విస్తరణపై విధించిన ఆంక్షలను తాజాగా ట్రంప్ తొలగించారు. కీలకమైన అంశాలపై లోతైన అధ్యయనం, విస్తృతమైన చర్చలు.. ఏవీ లేకుండా వచ్చీరాగానే కార్యనిర్వాహక ఆదేశాలు జారీ చేయడం ఆయన తొందరపాటుకు నిదర్శనమనే చెప్పాలి. పదవిలోకి రాకముందే హమాస్- ఇజ్రాయెల్ యుద్ధానికి ముగింపు పలికారనే ఘనతను ట్రంప్ దక్కించుకున్నారు. ఆయన హెచ్చరికలవల్లే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ దిగి వచ్చారని విశ్వసించేవారు ఎంతోమంది ఉన్నారు. రష్యా –ఉక్రెయిన్ యుద్ధానికి కూడా ట్రంప్ చరమాంకం పలుకుతారని ఆయన అనుయాయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఇది నిజమే అనుకున్న పక్షంలో, ఒకవైపు యుద్ధ విరమణకు కృషి చేస్తూ, మరోవైపు గ్రీన్‌లాండ్‌నూ, పనామా కాలువనూ స్వాధీనం చేసుకుంటామంటూ తొలిరోజే రెచ్చగొట్టే వ్యాఖ్య లు చేసిన ట్రంప్ మనస్తత్వాన్ని ఎలా అర్థం చేసుకోవాలి అనేది ఇక్కడ ప్రశ్న. తొలిసారి మాదిరిగానే ఈసారి కూడా ట్రంప్ ప్రసంగం దూకుడుగా, తన మద్దతుదారులు, దేశప్రజలలో ఉత్సాహం నింపేదిగా సాగింది. 'అమెరికాకు స్వర్ణయుగం మొదలైంది. మునుపెన్నడూ లేనంత దృఢమైన, పటిష్ఠమైన, అసాధారణమైన దేశంగా అమెరికాను తీర్చిదిద్దుతా'నంటూ ఆయన అభిమానుల హర్షధ్వానాల మధ్య ప్రతినబూనారు. మొదటిసారికంటే ఈ తడవ మరింత శక్తిమంతమైన నేతగా ట్రంప్ నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ప్రతినిధుల సభలోనూ, సెనేట్‌లోనూ మెజారిటీ బలం రిపబ్లికన్ పార్టీదే కావడం ఇందుకు కారణం. భారత్ %-% అమెరికా ద్వైపాక్షిక సంబంధాల విషయానికొస్తే మోడీ- జో బైడెన్ హయాంలో ఇరుదేశాల మధ్య బంధం మున్నెన్నడూ లేనంతగా బలోపేతమైందనేది జగద్విదితం.శత్రువుకు శత్రువు మనకు మిత్రుడన్న నానుడిని నిజం చేస్తూ ఇరు దేశాలకూ పక్కలో బల్లెంలా మారిన చైనా.. ఈ రెండు దేశాల మధ్య స్నేహసంబంధాలు బలపడటానికి కారణమైంది. అమెరికా ఉత్పత్తులపై భారత్ భారీ సుంకాలు విధిస్తోందంటూ ఇప్పటికే పలు సందర్భాల్లో ఆగ్రహం వ్యక్తం చేసిన ట్రంప్, భారత్ ఉత్పత్తులపైనా అదే విధంగా సుంకాలు విధించే అవకాశం ఉండవచ్చు. అంతమాత్రానికే, ఇరు దేశాల మధ్య సంబంధాలు బలహీనపడతాయని భావించరాదు. ట్రంప్ విదేశాంగ విధానంలో కొంత గందరగోళం ఉంటుందన్నది విస్పష్టం. ఇందుకు చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ను తన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆహ్వానించడాన్ని ఉదాహరణగా చెప్పుకోవచ్చు. వ్యక్తిగత దౌత్యంతో ప్రత్యర్థులను దారికి తెచ్చుకోవాలన్నది ఆయన ఉద్దేశం కావచ్చు కానీ, అమెరికాకు ప్రత్యామ్నాయ ఆర్థిక శక్తిగా ఎదిగుతున్న చైనా మెడలు వంచడం అనుకున్నంత సులభమేమీ కాదు. ట్రంప్ దుందుడుగు స్వభావాన్ని పసిగడుతూ భారత్ ఎప్పటికప్పుడు తన వ్యూహాలను పదును పెట్టుకోవలసిన అవసరం ఉంది.

# పెట్టుబడిదారుల గుప్పెట్లో శాస్త్ర విజ్ఞాన పురోగతి

గత సహస్రాబ్దిలో శాస్త్ర విజ్ఞానంలో జరిగిన వికాసం వెనుక ఒక పొసగని అంశం ఉంది. మామూలుగానైతే ఈ శాస్త్ర విజ్ఞాన వికాసం మానవుల స్వేచ్ఛను చాలా ఎక్కువ స్థాయిలో పెంపొందించగల శక్తి కలిగివుంది. మనిషికి, ప్రకృతికి నడుమ ఉన్న గతితార్కిక వైరుధ్యంలో మానవుడి సామర్థ్యాన్ని అది పెంచగలదు. నిరంతరం తనను తాను ప్రశ్నించుకుంటూ, ఆ ప్రశ్నలకు సమాధానాలను అన్వేషిస్తూ ఆ క్రమంలో శాస్త్రీయ విజ్ఞానం, కార్యాచరణ అనంతంగా అభివృద్ధి చెందుతూనేవుంటుంది. ఈ మొత్తం ప్రక్రియ అంతా మానవులు సమిష్టిగా విముక్తి పొందేందుకు దోహదం చేస్తుంది. కాని శాస్త్ర విజ్ఞాన అభివృద్ధి ద్వారా మానవులు పొందవలసిన స్వేచ్ఛ మాత్రం చాలావరకూ ఆచరణరూపం దాల్చలేదు. పైగా, కొద్దిమంది

తక్కిన మానవులమీద, సమాజాలమీద సాగిస్తున్న ఆధిపత్యాన్ని మరింత బలంగా కొనసాగించడానికి ఈ శాస్త్రవిజ్ఞాన వికాసం తోడ్పడుతోంది. అంటే మానవుల స్వేచ్ఛను మరింత పెంపొందించడానికి తోడ్పడవలసిన శాస్త్ర విజ్ఞానం ఆ మానవుల స్వేచ్ఛను మరింత కుదించడానికి, కొద్దిమంది ఆధిపత్యాన్ని పెంచడానికి తోడ్పడుతోంది. ఇదే ఆ పొసగని అంశం.ఒకప్పుడు సమాజం (యూరోపియన్ సమాజం) చర్చి ఉక్కుపిడికిలిలో ఇరుక్కుని ఉండేది. శాస్త్రవేత్త గెలియో చేత బలవంతంగా దైవప్రార్థన చేయించిన వైనం గుర్తుకు తెచ్చుకోవచ్చు. అటువంటి ఉక్కుపిడికిలిని బద్దలుగొట్టిన తర్వాతనే శాస్త్రవిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందడం జరిగింది. ఐతే ఇదంతా బూర్జువావిప్లవంలో భాగంగా, ఫ్యూడల్ వ్యవస్థను కూలదోసే క్రమంలో భాగంగా జరిగింది. ఇందుకు 1640 నాటి ఇంగ్లీషు విప్లవం ఒక ఉదాహరణ. అంటే యూరప్ లో ఆధునిక శాస్త్రవిజ్ఞానం అభివృద్ధి మొదటినుంచీ పెట్టుబడిదారీ అభివృద్ధితో విడదీయలేనంతగా ముడిపడివుంది. అందుచేత శాస్త్ర పరిశోధనల ఫలితాలను ఏ ప్రయోజనాలకోసం వినియోగించాలనేది అప్పటినుంచీ పెట్టుబడిదారీ వర్గమే ప్రధానంగా నిర్ణయిస్తూవస్తోంది. దీని ప్రభావం తాత్విక వాదనలపై కూడా పడింది. అకీల్ బిల్‌గ్రామీ వంటి తత్వ వేత్తలు ఈ ధోరణి పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ ధోరణి ఏమిటి ? ప్రకృతిని ఒక జడ పదార్థంగా పరిగణించడం, అటువంటి జడత్వాన్నే ప్రపంచంలో వివిధ మారుమూల ప్రాంతాల్లో జీవిస్తున్న ఆదివాసీలకు, స్థానిక తెగలకు కూడా ఆపాదించడం. ప్రకృతి శక్తులపై పశ్చిమ దేశాల ఆధిపత్యం (శాస్త్రవిజ్ఞానం ద్వారా) సమర్థనీయమేనని, దానితోబాటు మారుమూల ప్రాంతాల ప్రజలమీద కూడా సామ్రాజ్యవాద దేశాల ఆధిపత్యం న్యాయమేనని ఈ ధోరణిని అందిపుచ్చుకున్న తత్వ వేత్తలు చెప్తున్నారు. అంటే వాళ్ళు సామ్రాజ్యవాదాన్ని బలపరుస్తున్నారన్నమాట.

మానవులకు సంపూర్ణ స్వేచ్ఛను ఇవ్వగల శాస్త్ర విజ్ఞానం యొక్క పూర్తి ఫలితాలను పొందాలంటే పెట్టుబడిదారీ వ్యవస్థను దాటి ముందుకు పోవడమే మార్గం అని ఈ యుగంలో గొప్ప గొప్ప శాస్త్రవేత్తలు గ్రహించారు. అందుకే, పెట్టుబడిదారీ వ్యవస్థను కూలదోసే పోరాటాలు జరిగినప్పుడు వారంతా సోషలిజం వైపు నిలిచారు. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ అటువంటి శాస్త్రవేత్తల్లో ఒకరు. అతడు సోషలిజాన్ని గట్టిగా సమర్థించడమే గాక, రాజకీయ కార్యకలాపాల్లో, సభల్లో కూడా పాల్గొనేవాడు. అందుచేత అమెరికన్ గూఢచారిసంస్థ ఎఫ్‌బిఐ అతడి చర్యలను రహస్యంగా కనిపెట్టడానికి, ఎప్పటికప్పుడు రిపోర్టులు పంపడానికి గూఢచారులను నియమించింది. ఇది ఇప్పుడు అందరికీ తెలిసిన విషయమే. అతడి భావాల కారణంగానే ఆటం బాంబు తయారు చేయడానికి ఉద్దేశించిన మాన్‌హట్టన్ ప్రాజెక్టు లో ఐన్‌స్టీన్ ను భాగస్వామిని చేయడానికి భద్రతా కారణాల సాకుతో అనుమతినివ్వలేదు. ఐన్‌స్టీన్ మాదిరిగానే 20వ శతాబ్దపు అత్యుత్తమ శాస్త్రవేత్తలలో బ్రిటన్ కు చెందిన జె.డి బెర్నాల్ నుండి, జోసెఫ్ నీథం, జెబిఎస్ హాల్డేన్, హైమన్ లెవీ, జిహెచ్ హార్డీ, డొరొతీ హాడ్జ్‌కిన్, మరెందరో వామపక్ష ఉద్యమాలలో భాగస్వాములయ్యారు. నయా ఉదారవాదం అమలు కావడంతో పరిస్థితిలో మౌలికమైన మార్పు వచ్చింది. శాస్త్రవిజ్ఞానం ఒక సరుకుగా మారింది. శాస్త్ర పరిశోధనలకు నిధులు సమకూర్చే బాధ్యతనుండి ప్రభుత్వం తప్పుకుంది. ఆ పనిని కార్పొరేట్లకు అప్పగించింది. దీని వలన పెట్టుబడిదారీ వ్యవస్థను అధిగమించి శాస్త్రవిజ్ఞానం పురోగమించాలనే తన రాజకీయ భావాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం శాస్త్రవేత్తకు బాగా తగ్గిపోయింది.

నిధులను సమకూర్చే ప్రైవేటు దాతలకు ఆమోదయోగ్యంగా ఉండే శాస్త్రవేత్తలు మాత్రమే రిసెర్చి ప్రాజెక్టులలో భాగం కావడానికి అనుమతి పొందగలుగుతారు. సోషలిస్టు భావాలపట్ల విశ్వాసం కలిగివుండడం శాస్త్రవేత్తకు ఉపయోగకరంగా ఉండే అంశంగా లేదు. దాతలనుండి విరాళాలను సేకరించగల సామర్థ్యం ఉంటేనే యూనివర్సిటీలలో పదవులు దొరుకుతాయి. ఇంతవరకూ విద్యా రంగంలో తమ భావాలను స్వేచ్ఛగా వెల్లడించే వీలు ఉండేది. ఇప్పుడు ఆ విషయంలో కూడా పరిమితులు ఏర్పడ్డాయి. శాస్త్రవిజ్ఞానం ఒక సరుకుగా మారడం అంటే శాస్త్రవేత్తలు రాజకీయంగా పాలకవర్గాలకు అనుగుణంగా వ్యవహరించాల్సిన తప్పనిసరి పరిస్థితి ఏర్పడడం. తన పరిశోధన ద్వారా మానవులను మరింత స్వేచ్ఛా ప్రపంచం వైపు నడిపించాలనే లక్ష్యం కలిగివుండే హక్కు శాస్త్రవేత్తలకు లేకుండా పోతోంది. అందుచేత జరిగే శాస్త్ర పరిశోధనల పర్యవసానాలేమిటో పెద్దగా చర్చ జరగకుండానే వాటిని స్వీకరించడం, అమలు చేయడం జరుగుతోంది.

ఆ విధంగా ఆలోచనా రహితంగా నూతన శాస్త్రవిజ్ఞానాన్ని అమలులో పెట్టడం అనేది నేడు మన కళ్ళముందే కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ –ఎఐ) విషయంలో జరుగుతోంది. ఎఐ ని అమలు చేయడం వలన అనేక పర్యవసానాలు కలగవచ్చు. కాని ప్రస్తుతం నేను ఒక్కదాని గురించి మాత్రమే ఇక్కడ చర్చిస్తాను. అది ఎఐ ఫలితంగా కలిగే భారీ నిరుద్యోగం. ఈ మధ్య ఎఐ అమలును వ్యతిరేకిస్తూ హాలీవుడ్ స్క్రిప్ట్ రైటర్లు చేసిన సమ్మె పలువురి దృష్టిని ఆకట్టుకుంది. మానవ శ్రమను దేనినైనా చేయగల యంత్ర పరికరం వస్తే అది మానవులను శ్రమ నుండి విముక్తి చేస్తుంది. లేదా అదే మనుషులతో మరింత ఎక్కువ ఉత్పత్తిని అదే సమయంలో చేయించగలుగుతుంది. ఆవిధంగా ప్రజానీకానికి మరింత ఎక్కువ సరుకులను, సేవలను అందించగలుగుతుంది. కాని పెట్టుబడిదారీ వ్యవస్థలో మానవులకు బదులు వినియోగించగల కొత్త పరికరం ఏది వచ్చినా అది మానవుల కష్టాలను పెంచడానికే దారి తీస్తుంది. ఒకానొక పరికరం మానవుల ఉత్పాదకతను రెట్టింపు చేయగలుగుతుంది అనుకోండి. పెట్టుబడిదారీ వ్యవస్థలో ప్రతీ పెట్టుబడిదారుడూ ఆ పరికరాలను వినియోగించి తనవద్ద పని చేసే ఉద్యోగులలో సగం మందిని ఉద్యోగాలనుండి తొలగిస్తాడు. దీని ఫలితంగా కార్మికుల రిజర్వు సైన్యం (నిరుద్యోగం) రెట్టింపు అవుతుంది. అంతే కాక, ఉద్యోగాలు చేస్తున్న కార్మికుల జీతాలు కూడా ఏమీ పెరగవు. అందుచేత వేతనాలకు చెల్లించే మొత్తం సగానికి సగం తగ్గుతుంది. ఇంకోపక్క ఉత్పత్తి అయిన సరుకులో మిగిలిపోయేది పెరుగుతుంది. ఉత్పత్తి అయిన సరుకుకు సరిపడా డిమాండ్ లేనందువలన ఉత్పత్తిని తగ్గించవలసివస్తుంది. అప్పుడు నిరుద్యోగం మరింత పెరుగుతుంది.ఇంగ్లీషు ఆర్థికవేత్త డేవిడ్‌రికార్డో సాంకేతిక స్థాయి పెరిగితే డిమాండ్ తగ్గి, దాని ఫలితంగా నిరుద్యోగం అదనంగా పెరుగుతుంది అన్న వాదనను గుర్తించలేదు. అతడు 'సే' యొక్క సూత్రాన్ని బలంగా నమ్మాడు." కొత్త సాంకేతిక పరిజ్ఞానం వచ్చినందువలన పెట్టుబడిదారుడికి మిగులు అదనంగా వస్తుంది. దానిని అతడు మళ్ళీ పెట్టుబడి పెడతాడు. అందుచేత అదనపు ఉద్యోగాల కలుగుతాయి. సాంకేతిక పరిజ్ఞానం కొత్తగా వచ్చినందువలన మార్కెట్ లో డిమాండ్ ఏమీ తగ్గిపోదు. ఒకవేళ తగ్గినా అది తాత్కాలికమే. కొత్త పెట్టుబడులు రాగానే మళ్ళీ ఉపాధి పెరుగుతుంది. 'అంతేగాక, సాంకేతిక పరిజ్ఞానం కొత్తగా ప్రవేశపెట్టక మునుపు ఉన్న ఉద్యోగాల కంటే అదనంగా ఉద్యోగాలు వస్తాయి." ఇదీ సే సూత్రం సారాంశం. ఐతే ఈ సే సూత్రం ఆచరణలో వర్తించదు. మార్కెట్ ఎంతమేరకు పెరిగే అవకాశం ఉంది అన్నదానిని బట్టి పెట్టుబడులు అదనంగా వస్తాయి తప్ప సరుకు అమ్ముడుపోతే ఎంత లాభం వస్తుంది అన్నదానిని బట్టి కాదు. ( ఒకవేళ ఇంతవరకూ విస్తరించని కొత్త మార్కెట్లకు విస్తరించే అవకాశం ఉంటే వలస పాలన కాలంలో మాదిరిగా, లేక, మార్కెట్ లో డిమాండ్ పడిపోయినప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకుని డిమాండ్ ను నిలబెట్టే చర్యలు తీసుకునే వీలు ఉంటే అప్పుడు కొత్త టెక్నాలజీ వలన అదనపు నిరుద్యోగం రాకపోవచ్చు) సంపన్న పశ్చిమ దేశాల్లో కొత్త టెక్నాలజీ ప్రవేశం అదనపు నిరుద్యోగానికి దారి తీయకపోడానికి కారణం (1) వాళ్ళకి వలసదేశాల మార్కెట్లు అందుబాటులో ఉండడం, ( దాని వలన కొత్త టెక్నాలజీ ప్రవేశం సంపన్న పశ్చిమ దేశాలలో కాకుండా వలసదేశాలలో భారీ నిరుద్యోగానికి దారి తీసింది. చిన్నచిన్న పరిశ్రమలు, చేతివృత్తులు దివాలా తీశాయి) అంటే నిరుద్యోగాన్ని వలసదేశాలకు ఎగుమతి చేశారన్నమాట. (2) మొదటి ప్రపంచ యుద్ధం వచ్చేవరకూ దాదాపు 19వ శతాబ్దం అంత కాలమూ యూరప్ నుంచి భారీగా కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ లకు వలసలు నడిచాయి. దాని వలన యూరప్ లో నిరుద్యోగం తలెత్తినా, అది నిలవలేదు.

కాని ఈ రోజు పరిస్థితి పూర్తిగా భిన్నం. వలసవిధానం ఉనికిలో లేకపోవడం అనేది ఒక్కటే తేడా కాదు. సంపన్న పశ్చిమ దేశాలలో తగ్గే డిమాండ్ నంతటినీ భర్తీ చేయగల స్థితిలో మూడో ప్రపంచ దేశాలు లేవు. అదే విధంగా నయా ఉదారవాద విధానాల అమలు కారణంగా ప్రభుత్వం మార్కెట్ లో జోక్యం చేసుకోలేదు. ఎఫ్ఆర్‌బిఎం చట్టం విధించిన పరిమితులు, సంపన్నులమీద అధిక పన్నులు విధించకూడదన్న ఆంక్షలు ప్రభుత్వం తన వ్యయాన్ని పెంచుకునేందుకు లేకుండా కట్టడి చేస్తున్నాయి. ఇక కార్మికులమీద అదనపు పన్నులు వేస్తే దాని వలన స్థూల డిమాండ్ ఏమీ పెరగదు. అందుచేత పెట్టుబడివారీ విధానం కొనసాగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో కృత్రిమ మేథస్సు ను వినియోగిస్తే అనివార్యంగా భారీగా నిరుద్యోగం పెరుగుతుంది.ఇదే సోషలిస్టు ఆర్థిక వ్యవస్థలో ఏవిధంగా ఉంటుందో చూడండి. ఏ రకమైన యాంత్రీకరణ అయినా, ఎఐ ని సైతం వినియోగించినా, అక్కడ కార్మికుల చాకిరీ తగ్గుతుంది కాని ఉపాధి పోదు. ఇక ఉత్పత్తి ఎంత జరగాలో, వేతనాలు ఏ స్థాయిలో ఉండాలో కేంద్రీకృతంగానే నిర్ణయించడం జరుగుతుంది. కనుక మార్కెట్ లో డిమాండ్ పడిపోదు. అందుచేత ఏ నష్టమూ కలగని రీతిలో కృత్రిమ మేథస్సును వినియోగించాలంటే అందుకు ఈ పెట్టుబడిదారీ వ్యవస్థను అధిగమించి సోషలిజం వైపు పోవడం ఒక్కటే మార్గం.

# భావ ప్రకటనా స్వేచ్ఛకు పరిమితి లేదా!



చెప్పేది మంచి అయినప్పుడు 'వినదగునెవ్వరు చెప్పిన' అన్నది కరెక్టే. ద్వేషభావం, కోపం, బాధ కలిగించనివి, అసత్యాలు కానివి చెప్పడమైనా, వినడమైనా మంచిదే. కానీ నేడు ఆ సంస్కృతి కనపడడం లేదు. సెల్ ఫోన్ విచ్చలవిడి వాడకం మొదలైన దగ్గర నుండి సంభాషణల విలువ అథఃపాతాళానికి దిగజారి, ఉన్నావా? తిన్నావా? పడుకున్నావా? లాంటి తేలిక పదాలు, బూతు కవరింగుల డబుల్ మీనింగ్‌ల దాకా విలువ లేని మాటలే వినసొంపవు తున్నాయి. 'వృథా లాపన- వృథా కాలయాపన' జరుగుతోంది. వ్యక్తిగత విషయాలు వదిలేస్తే, సామాజిక, రాజకీయ విషయాలకు సంబంధించిన వితండవాదన, విపరీత ధోరణి, విశృంఖల సంభాషణలు, వినలేని, రాయలేని మాటలతో కొత్తపుంతలు తొక్కుతూ జర్నలిజం పేరుతో ఫుల్ మాస్కులు తొడుక్కున్న అనేక చిన్నచితకా యూ ట్యూబ్ ఛానల్స్, మిగతా సోషల్ మీడియా వేదికలు, వారు చెప్పిందే వార్త అన్నట్టు,

వారి వ్యక్తిగత అభిప్రాయాలను వినాల్సిందే అన్నట్లుగా ప్రజలకు విషయంలో విషాన్ని కలిపి బుర్రలోకి ఎక్కిస్తున్నారు. కొన్ని నేషనల్, లోకల్ న్యూస్ పేపర్లు, న్యూస్ ఛానల్స్ కూడా ఏదో ఒక రాజకీయ నీడలో అక్షరాలకు హంగులద్దుతూ ఆ రంగులు ప్రజలకు పులిమే ప్రయత్నం చేస్తున్నాయి. యూ ట్యూబులో ఛానల్ ఓపన్ చేయగలిగే జడ పదార్థం కూడా జర్నలిజం ఆకారమై, విశృంఖలతకు ప్రాకారమవుతోంది. పుంఖానుపుంఖాలుగా, ఆరోగ్యం, వైరాగ్యం, భక్తి, ముక్తి, విరక్తి, విముక్తి, రాజకీయం, అరాచకీయం ఏదైనా వారి సొంత అభిప్రాయాల కలబోతను మనకు సూక్తి ముక్తావళిగా వినిపిస్తున్నాయి. ఇక నిషేధించబడ్డ శృంగారాలు, శ్రుతి మించడాలు కూడా ప్రసారాలకు కొత్తదారులు వెతుక్కుంటూ కోరుకున్న వాళ్ళకు కనువిందు చేస్తూనే ఉన్నాయి. 'అంతా నా యిష్టం' అనుకుంటున్న కొన్ని మీడియా వేదికల్లో కనీసం మన వ్యక్తిగత అభిప్రాయం వ్యక్తం చేయడానికి కూడా రాజకీయ పార్టీల పర్మీషనో, సోషల్ మీడియా పర్మీషనో తీసుకోవాలనే విషయం అవగాహన లేని అమాయకురాలు గీతాంజలి అనే అమ్మాయి ఇటీవల ప్రభుత్వం నుండి పొందిన లబ్ధిని సంతోషంగా మైకు ముందు వెలిబుచ్చిన కారణమే నేరమై సోషల్ మీడియాలో కొందరు వ్యక్తుల ట్రోలింగ్‌లకు తీవ్ర మనస్తాపం చెంది రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఈ రాష్ట్ర ప్రజలు తలదించుకోవాల్సిన పరిస్థితి కల్పించి, వారి కుటుంబంలో తీవ్రమైన విషాదాన్ని నింపింది. భరించలేని వికృత ట్రోలింగ్ ఒక ప్రాణాన్ని బలి తీసుకుంది. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం అనేక రంగాల నిపుణులతో సంప్రదింపుల తర్వాత 2000 నాటి చట్టప్రకారం అశ్లీల వెబ్‌సైట్లను, ఒటిటి ప్లాట్‌ఫాంలను కొన్నింటిని తొలగించే చర్య తీసుకుంది.అధునాతన నాగరికతను ఉదాత్తంగా వంటబట్టించుకున్న వారు కొందరు దీన్ని వ్యతిరేకించినా చర్యలు మంచికోసం చేసినవిగా గుర్తించాలి. సోషల్ మీడియా వేదికగా ఎన్నో వ్యాపార, ఉద్యోగరంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకొని అభివృద్ధితో జీవితాలను మార్చుకుని కీర్తిగడించినవారెందరో ఉన్నారు. కానీ భావ ప్రకటనా స్వేచ్ఛ ముసుగులో వ్యక్తిగత హననం, అవాస్తవాల ప్రచారాలకు ఈ వేదికలను ఉపయోగించే వారిపై నియంత్రణకు కఠినమైన చట్టాలు లేకపోవడం దురదృష్టం. ప్రభుత్వాల మీద బురదజల్లే వ్యక్తులు, ఛానళ్ళు మాత్రం కేసులపాలవుతున్నారు. వ్యవస్థీకృతంగా జరిగే నేరాలపైన చర్యలు అంత వేగవంతంగా లేకపోవడంవల్ల అనేక మంది ఇబ్బందుల పాలవుతున్నారు. కొన్ని సందర్భాల్లో మహిళలపై మహిళలే అసభ్యకరంగా పోస్టులు పెట్టడం ఈ సమాజంలోని భ్రష్టత్వాన్ని బహిరంగపరుస్తోంది. పార్టీల పట్ల, లేదా ప్రభుత్వాల పట్ల, నాయకులపట్ల లేక ఈ సమాజం పట్ల ఏ మనిషికైనా ఉన్న వ్యక్తిగత అభిప్రాయాన్ని సున్నితంగా భావ వ్యక్తీకరణ చేయడంలో తప్పులేదు కానీ తమకు భజన చేయనివారం దరినీ బలితీసుకుంటామంటే మాత్రం అది ఆమోదించవలసిన విషయం కాదు. కొత్తపుంతలు తొక్కుతున్న సాంకేతికత సరైన రీతిలో ఉపయోగించుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత.

# గతేడాదితో పోలిస్తే ఈసారి ఉద్యోగుల జీతం ఎంత పెరగనుంది? సర్వే ఏం చెబుతోంది!



వివిధ రంగాల్లో పనిచేస్తున్న లక్షలాది మంది ఉద్యోగులు తమ జీతాల పెంపు కోసం ఎదురుచూస్తున్నారు. మార్చి 31, 2025 చివరి నాటికి కార్పొరేట్, ప్రైవేట్ కంపెనీలలో మదింపు ఫారమ్‌ల నింపడం ప్రారంభమవుతుంది. ఆ తర్వాత జీతాల పెంపు ప్రక్రియ ప్రారంభమవుతుంది.
ఏప్రిల్‌లో జీతం పెంపుపై ఉద్యోగులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మార్చి నెల ముగియడానికి కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉండగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న లక్షలాది మంది ఉద్యోగులు తమ జీతాల పెంపు కోసం ఎదురుచూస్తున్నారు. మార్చి 31, 2025 చివరి నాటికి కార్పొరేట్, ప్రైవేట్ కంపెనీలలో మదింపు ఫారమ్‌ల నింపడం ప్రారంభమవుతుంది.
ఆ తర్వాత జీతాల పెంపు ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఏప్రిల్‌లో జీతం పెంపుపై ఉద్యోగులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈసారి మీ జీతం ఎంత పెరుగుతుందో తెలుసా? ఇంక్రిమెంట్ ఎంత అవుతుంది%ా%? ఇప్పుడు దీనికి సంబంధించి సర్వే వచ్చింది. ఆ వివరాలు ఏంటో తెలుసుకుందాం.
కన్సల్టింగ్ సంస్థ డెలాయిట్ ఇటీవలి సర్వే ప్రకారం.. భారతదేశంలో సగటు జీతం పెంపు 2025లో 9%గా ఉండవచ్చు. ఇది గత సంవత్సరం 9.2% కంటే స్వల్పంగా తక్కువ. డెలాయిట్ ఇండియా టాలెంట్ ఔట్‌లుక్ 2025 సర్వే కూడా దేశంలోని ప్రతి మూడింటిలో ఒకటి ఈ ఏడాది రెండంకెల వేతనాలు చెల్లించాలని యోచిస్తున్నట్లు వెల్లడించింది. అయితే సగటు జీతం పెంపు గతేడాది కంటే తక్కువగా ఉంది. బిజినెస్ ప్రాసెస్ అవుట్‌సోర్సింగ్ నాలెడ్జ్ ప్రాసెస్ అవుట్‌సోర్సింగ్ మినహా అన్ని రంగాలలో 2025 జీతాల పెంపు అంచనాలు కోవిడ్-పూర్వ స్థాయిల కంటే ఎక్కువగా ఉన్నాయి.
టీడీఎస్ అంటే ఏమిటి? దీన్ని ఉద్యోగి జీతంలో ఎందుకు కట్ చేస్తారు?
కంపెనీలు జూనియర్ మేనేజ్‌మెంట్ ఉద్యోగులకు రెండంకెల జీతాలు పెంచవచ్చని సర్వే అంచనా వేసింది. కానీ అది పనితీరుపై ఆధారపడి ఉంటుంది. కంపెనీలు తమ బెల్ కర్వ్‌ల విషయంలో కఠినంగా మారవచ్చని, దీని వల్ల టాప్ రేటింగ్‌లు సాధించడం కష్టమవుతుందని డెలాయిట్ నివేదిక పేర్కొంది. ఏది ఏమైనప్పటికీ, "సగటు" రేటింగ్‌లతో ఉద్యోగులకు ఇచ్చిన దాని కంటే 1.8 రెట్లు వేతన పెంపుదలని అత్యుత్తమ ప్రదర్శనకారులు ఇప్పటికీ ఆశించవచ్చు. "సగటు కంటే తక్కువ" రేటింగ్‌లు ఉన్న ఉద్యోగులకు, జీతం పెరుగుదల గత సంవత్సరం కంటే తక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. 2023లో 0.6%ఇ%తో పోలిస్తే 2025లో 0.4%, 2024లో పదోన్నతి పొందే ఉద్యోగుల శాతం 12.3% నుంచి 11.5%కి తగ్గింది. సర్వే ప్రకారం, 2023 నాటికి సంస్థలు కీలక ప్రతిభను నిలుపుకోవడానికి ప్రమోషన్లలో 7.5% పెరుగుదలను కొనసాగించే అవకాశం ఉంది. ఆర్థిక సంస్థలు, ఇంజినీరింగ్, ఆటోమొబైల్, లైఫ్ సైన్సెస్‌లకు సంబంధించిన రంగాల్లో అత్యధిక జీతాల పెంపు ఉంటుందని మరో సర్వేలో తేలింది. లైఫ్ సైన్సెస్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్‌లలో 9.9% జీతాలు పెరిగాయని నివేదించబడింది.
ఇ-కామర్స్ 9.2 శాతం, తయారీ 10.1 శాతం, జీతం, కన్సల్టింగ్, సర్వీసెస్, రిటైల్, టెక్నాలజీ వంటి కంపెనీలలో జీతాల పెరుగుదల తగ్గవచ్చు. అదే సమయంలో తయారీ రంగంలో జీతాలు సగటున 10.1% పెరుగుతాయని అంచనా.

# వ్యాపారం

## రైడ్ కోసం అధిక చార్జీలు వసూలు చేసిన ఉబెర్ దిమ్మతిరిగే షాక్ ఇచ్చిన వినియోగదారుల కమిషన్




చండీగఢ్‌లోని వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఒక చిన్న రైడ్ కోసం అధిక ఛార్జీలు వసూలు చేసిన ఉబెర్ కస్టమర్‌కు పరిహారం మంజూరు చేసింది. ఆగస్టు 6, 2021న కేవలం 8.83 కిలోమీటర్ల ప్రయాణానికి రూ. 1,334 రైడ్ ఛార్జీ విధించింది. దీంతో బాధితుడు వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌ను ఆశ్రయించగా అశ్వనీ ప్రషార్‌కు రూ. 10,000తో పాటు చట్టపరమైన ఖర్చుల కోసం అదనంగా రూ. 10,000 ఇప్పించారు. ఇటీవల కాలంలో పెరిగిన టెక్నాలజీ మన అవసరాలను బాగా తీరుస్తుంది. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్ వినియోగం పెరగడంతో వివిధ యాప్స్ ద్వారా ప్రజా రవాణా కూడా పెరిగింది. ఊబర్, ఓలా వంటి యాప్స్ ద్వారా మన ఇంటి వద్ద నుంచే గమ్యస్థానానికి వెళ్లే సౌకర్యాలు పెరిగాయి. అయితే ఒక్కోసారి మనం ప్రయాణించిన దూరం కంటే అధికంగా చార్జీలను చెల్లించాల్సి వస్తుంది. చండీగఢ్‌లోని వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఒక చిన్న రైడ్ కోసం అధిక ఛార్జీలు వసూలు చేసిన ఉబెర్ కస్టమర్‌కు పరిహారం మంజూరు చేసింది. ఆగస్టు 6, 2021న కేవలం 8.83 కిలోమీటర్ల ప్రయాణానికి రూ. 1,334 రైడ్ ఛార్జీ విధించింది. దీంతో బాధితుడు వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌ను ఆశ్రయించగా అశ్వనీ ప్రషార్‌కు రూ. 10,000తో పాటు చట్టపరమైన ఖర్చుల కోసం అదనంగా రూ. 10,000 ఇప్పించారు. ఉబెర్‌పై చర్యల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. అశ్వనీ ప్రషార్ తన రైడ్‌కు సంబంధించిన ముందస్తు ఛార్జీలు రూ. 359 చూపించగా అనంతరం అది రూ.1334 చూపించింది. దీంతో అశ్వనీ ప్రషార్ కస్టమర్ చాట్‌లు, ఈ-మెయిల్‌ల ద్వారా సమస్యను పరిష్కరించడానికి అతను ప్రయత్నించినప్పటికీ అతనికి ఎటువంటి పరిష్కారం లభించలేదు. దీంతో అతడు వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాడు. అయితే ఉబెర్ ఇండియా ఛార్జీల పెంపును సమర్థించింది. పర్యటనలో అనేక రూట్ డివియేషన్స్ దీనికి కారణమని పేర్కొంది. ఏది ఏమైనప్పటికీ ముందస్తు ఛార్జీలు వాస్తవ ఛార్జీల మధ్య వ్యత్యాసం అన్యాయమైన వాణిజ్య పద్ధతిని కలిగి ఉందని వినియోగదారుల కమిషన్ పేర్కొంది. దీంతో వినియోగదారుడు మానసిక క్షోభ, వేధింపులకు పరిహారం పొందే అర్హతను గుర్తించి ప్రషార్‌కు అనుకూలమైన తీర్పు ఇచ్చారు. పారదర్శకతను కొనసాగించడంతో పాటు వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టడం ఉబెర్ వంటి సర్వీస్ ప్రొవైడర్ల బాధ్యత అని కమిషన్ పేర్కొంది. ప్రషార్‌కు పరిహారం చెల్లించడంతో అతని వ్యాజ్య ఖర్చులను భరించడంతోపాటు ఉబెర్ రూ. 10,000 మొత్తాన్ని వినియోగదారుల సంక్షేమ నిధికి జమ చేయాలని ఇది ఆదేశించింది. అడ్వాన్స్ బుకింగ్ సమయంలో అసలు కాంట్రాక్ట్ ఛార్జీల కంటే అదనపు ఛార్జీలు వసూలు చేయడం అన్యాయమైన వాణిజ్య పద్ధతి, దీనిని తిరస్కరించాలని తీర్పులో పేర్కొంది. బాధితుడి నష్టపరిహారం అందజేయాలని ఆదేశించింది. ఉబెర్, దాని డ్రైవర్ల మధ్య ఒప్పందాల చిక్కుల గురించి వినియోగదారులకు అంతర్దృష్టి లేదని డ్రైవర్ భాగస్వాములతో ఏవైనా రహస్య ఒప్పందాలు ఉన్నప్పటికీ ఉబెర్ కచ్చితంగా జవాబుదారీగా ఉంటుందని వెల్లడించింది. కోర్టు ఆదేశాలకు మేరకు ఇండియా ప్లాట్‌ఫారమ్‌కు సంబంధించిన విశ్వసనీయత గురించి వినియోగదారులకు భరోసా ఇవ్వాల్సిన అవసరాన్ని గుర్తిస్తూ ఉబెర్ క్రెడిట్స్‌లోని ఛార్జీలో కొంత భాగాన్ని గుడ్‌విల్ కింద వాపసు చేసింది.

## ఐపీఎల్ చరిత్రలో అత్యంత చెత్త రికార్డులో ముగ్గురు దిగ్గజాలు.. లిస్టులో ఇద్దరు భారత్ నుంచే



ఐపీఎల్ చరిత్రలో ఎన్నో అద్భుతమైన రికార్డులు ఉన్నాయి. అలాగే, కొన్ని చెత్త రికార్డులు కూడా ఉన్నాయి. అయితే, ముఖ్యంగా చెప్పుకోవ్వాల్సిన అత్యంత చెత్త రికార్డులో టాప్ 3 స్థానాలను తీసుకుంటే, ఇద్దరు భారత్ నుంచే ఉండడం గమనార్హం. ఆ వివరాలేంటో ఓసారి చూద్దాం..%క్రికెట్ ప్రపంచంలో అత్యంత ఉత్కంఠభరితమైన టీ20 లీగ్ ఐపీఎల్ మరో ఎడిషన్ ముందుంది. ఈ మెగా టీ20 లీగ్‌కి ప్రస్తుతం 18వ సీజన్‌కి సిద్ధమైంది. ఫ్రాంచైజీలు ఐపీఎల్ 2025 కోసం తమ సన్నాహాలను ప్రారంభించాయి. ఐపీఎల్‌లో రికార్డులు సృష్టించాలనే ఉద్దేశంతో ఆటగాళ్లు మరోసారి రంగంలోకి దిగనున్నారు. ఈ బ్లాక్‌బస్టర్ టీ20 లీగ్‌లో ఎన్నో అద్భుతమైన రికార్డులు నమోదయ్యాయి. ఇందులో కొన్ని చెత్త రికార్డులు కూడా ఉన్నాయి. వీటిని ఆటగాళ్లు ఎప్పటికీ గుర్తుంచుకోవాలనుకోరు. కాబట్టి, ఏ ఆటగాడు గుర్తుంచుకోవడానికి ఇష్టపడని కొన్ని రికార్డుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. ఈ లీగ్‌లో కొంతమంది బ్యాట్స్‌మెన్‌లు అత్యధిక సంఖ్యలో జీరోకే ఔటైన అవాంఛిత రికార్డును కలిగి ఉన్నారు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సంఖ్యలో డకౌట్ అయిన ముగ్గురు ఆటగాళ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..
భారత క్రికెట్ జట్టు స్టార్ బ్యాట్స్‌మెన్, ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన బ్యాట్స్‌మెన్ జాబితాలో చేరిన రోహిత్ శర్మ కూడా ఈ అవాంఛిత రికార్డుతో సంబంధం కలిగి ఉన్నాడు. ఈ మెగా లీగ్‌లో బౌలర్లను విపరీతంగా నాశనం చేసిన హిట్‌మ్యాన్.. ఈ లీగ్‌లో అత్యధిక సార్లు సున్నాకి అవుటైన మూడో బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఐపీఎల్ చరిత్రలో 2008 నుంచి 2024 వరకు 257 మ్యాచ్‌ల్లో 252 ఇన్నింగ్స్‌ల్లో 17 సార్లు ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు చేరుకున్నాడు.
టీమ్ ఇండియా మాజీ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ దినేష్ కార్తీక్ ఐపీఎల్ తొలి సీజన్ నుంచే ఆడుతున్నాడు. గత సంవత్సరం %ూా% ముగిసిన తర్వాత అతను ఐపీఎల్, అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. ఈ మెగా టీ20 లీగ్‌లో దినేష్ కార్తీక్ కొన్ని అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడగలిగాడు. అయితే, అతను అత్యధిక సార్లు ఔట్ అయిన జాబితాలో కూడా ఉన్నాడు. ఐపీఎల్‌లో 257 మ్యాచ్‌లు ఆడిన కార్తీక్ 234 ఇన్నింగ్స్‌ల్లో 18 సార్లు ఖాతా తెరవకుండానే ఔటయ్యాడు. ఆస్ట్రేలియా ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్‌లలో ఒకరైన గ్లెన్ మాక్స్‌వెల్ అంతర్జాతీయ క్రికెట్‌లో భారీ స్థాయిని కలిగి ఉన్నాడు. ఐపీఎల్‌లో కూడా ఈ బ్యాట్స్‌మెన్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. గ్లెన్ మాక్స్‌వెల్ 2012 నుంచి %ూా%లో ఆడుతున్నాడు. అతని పేరు మీద అత్యంత ఇబ్బందికరమైన రికార్డులలో ఒకటి కలిగి ఉన్నాడు. ఈ లీగ్‌లో ఇప్పటివరకు 134 మ్యాచ్‌లు ఆడిన మ్యాక్స్‌వెల్ 129 ఇన్నింగ్స్‌లలో 18 సార్లు డకౌట్ అయ్యాడు. అతను ఈ జాబితాలో ముందంజలో ఉన్నాడు.

# క్రీడలు

## కెప్టెన్ గా చరిత్ అసలంక.. టీమిండియా ప్లేయర్లకు చోటు దక్కలేదుగా.. అసలు కారణమిదేనా..?..?




2024 ఐసీసీ మెన్స్ వన్డే జట్టులో భారతీయులకు చోటు దక్కలేదు, ఎందుకంటే భారత్ కేవలం మూడు వన్డేలు ఆడింది. శ్రీలంక ఆటగాడు చరిత్ అసలంక కెప్టెన్‌గా ఎంపికయ్యాడు, 16 మ్యాచ్‌లలో 605 పరుగులు చేశాడు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ ఆటగాళ్లు మరియు వనిందు హసరంగ వంటి ప్రముఖ ఆటగాళ్లు జట్టులో చోటు సంపాదించారు. 2024 ఐసీసీ మెన్స్ వన్డే జట్టులో టీమిండియా ప్లేయర్లకు ఒక్కరికి కూడా చోటు దక్కలేదు. శ్రీలంక ఆటగాడు చరిత్ అసలంక ఈ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. జట్టులో పాకిస్తాన్‌కు చెందిన సైమ్ ఆయుబ్, షాహీన్ షా అఫ్రిది, హారిస్ రౌఫ్ చోటు దక్కించుకున్నారు.
2024లో టీమిండియా కేవలం మూడు వన్డేలు మాత్రమే ఆడింది. అవి కూడా శ్రీలంకతో ఆగస్టులో జరిగినవి. మూడు మ్యాచ్‌ల్లో ఒక్కదానిలో కూడా మన జట్టు గెలవలేకపోయింది. రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోగా, ఒకటి టైగా ముగిసింది. భారత్ చివరిసారి వన్డే మ్యాచ్ విజయాన్ని 2023 ప్రపంచ కప్ సెమీఫైనల్‌లో న్యూజిలాండ్‌పై వాంఖడే స్టేడియంలో అందుకుంది.
2024లో శ్రీలంక 21 వన్డేలలో 13 విజయాలు సాధించింది. ఆఫ్ఘనిస్తాన్, జింబాబ్వే, భారత్, వెస్టిండీస్‌లపై వరుసగా నాలుగు సిరీస్‌లను గెలుచుకుంది. చరిత్ అసలంక 16 వన్డేల్లో 605 పరుగులు చేయగా, వాటిలో ఒక శతకంతో పాటు నాలుగు అర్ధశతకాలు ఉన్నాయి. అతని సగటు 50.02.
పాకిస్తాన్ ఆటగాడు సైమ్ ఆయుబ్, ఆఫ్ఘనిస్తాన్ ఆటగాడు రహ్మానుల్లా గుర్‌బాజ్ జట్టుకు ఓపెనర్లుగా ఎంపికయ్యారు. సైమ్ ఇటీవల దక్షిణాఫ్రికాపై వన్డే సిరీస్‌లో శతకాలు సాధించి ఆకట్టుకున్నాడు. గుర్‌బాజ్ 11 మ్యాచ్‌లలో 531 పరుగులు చేసి, మూడు శతకాలు, రెండు అర్ధశతకాలు సాధించాడు.
శ్రీలంక ఆటగాళ్లు పతుమ్ నిస్సంకా, కుసల్ మెండిస్ మధ్యవర్తి స్థానంలో ఉన్నారు. వెస్టిండీస్ ఆటగాడు షెర్ఫేన్ రదర్‌ఫోర్డ్ 9 మ్యాచ్‌లలో 425 పరుగులు చేసి, 106.2 సగటుతో చెలరేగాడు.
ఆఫ్ఘనిస్తాన్ ఆటగాడు అజ్మతుల్లా ఒమర్‌జాయ్ ఆల్‌రౌండర్‌గా తన ప్రతిభను చాటాడు. అతడు బ్యాటింగ్, బౌలింగ్‌లో తనకంటూ ప్రత్యేకతను ప్రదర్శించాడు.
శ్రీలంక ఆటగాడు వనిందు హసరంగ 2024 జనవరిలో జింబాబ్వేపై 7/19 గణాంకాలతో చరిత్ర సృష్టించాడు. ఇది వన్డే చరిత్రలో ఐదవ అత్యుత్తమ బౌలింగ్ గణాంకం.

# నల్లమలలో జంగిల్ సఫారీ.. అందమైన అడవులు, వన్యమృగాలు.. ఇంకెన్నో అద్భుతాలు





నల్లమల అడవి సుమారు 10 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో కృష్ణా –పెన్నా నదుల మధ్య ప్రాంతంలో విస్థరించి ఉంటుంది.తూర్పు కనుమలలో నల్లమల అడవులు ఒక భాగం. పల్నాడు జిల్లా లోని గుత్తికొండ నుండి నల్లమల అడవులు ప్రారంభమౌ తాయి. నల్లమల మధ్యభాగం లోని నాగార్జునసాగర్ – శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ దేశంలోనే రెండవ అతిపెద్ద పులుల అభ్యయారణ్యం. దీనిపరిధి సుమారు 3 వేల ఐదు వందల చదరపు కిలోమీటర్లు. ఇక్కడ దాదాపుగా 73 వరకు పులులు వందల సంఖ్యలో చిరుత పులులు,ఎలుగుబంట్లు ఉన్నాయని ఫారెస్ట్ అధికారులు తెలియజేశారు. నల్లమలమరోవైపు నల్లమల అభయారణ్యంలో జీవ వైవిధ్యంపై శాస్త్రవేత్తల పరిశోధనలు జరుపుతున్నారు. సున్నిపెంటలోని బయోడైవర్సిటీ కేంద్రంగా ఈ పరిశోధనలు సాగుతున్నాయి. గత కొంత కాలంగా నల్లమలలో వన్యప్రాణుల సంతతి పెరుగుతూ వస్తోంది. దట్టమైన అడవులు కూడా విస్తరిస్తున్నాయని రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచం లో మరెక్కడా లేనటువంటిది,కేవలం నల్లమల అడవులలో మాత్రమే కనిపించే అరుదైన మూషిక జింక నల్లమల అడవుల ప్రత్యేకం.ఇవి మూడు సెంటీమీటర్ల నుండి ఎనిమిది సెంటీమీటర్ల వరకు పెరుగుతాయి.రెండు నుండి మూడు కిలోలు మాత్రమే బరువు పెరుగుతాయి.వీటిని అధికారులు అంతరించిపోయిన జాతిగా నమోదు చేశారు.ఐతే అనూహ్యంగా గడచిన ఐదేళ్ళలో తొలిసారి మూషిక జింకలను మళ్ళీ గుర్తించారు.ఇంకా జింకలు ,కణితి లు, సాంబార్ డీర్ లు ,దుప్పులు ,కొండగొర్రెలు ఇక్కడ ఆవాసం ఏర్పరచుకొన్నాయి. నల్లమలలో అత్యంత అరుదైన శ్రీలంకన్ ఫ్లైయింగ్ స్నేక్, అరుదైన జాతికి చెందిన గద్ద లను ,వందలాది రకాల సాలీడు లను మరెన్నో రకాల అరుదైన కీటకాలను శాస్త్రవేత్తలు నల్లమల అభయారణ్యంలో కనుగొన్నారు.వీటిలో మెటోక్రొమాస్‌టిస్ నైగ్రోఫి యొరేటో, మారస్ శ్రీశైల యెన్సిస్(సాలీడు), నాగార్జునసాగర్ రేజర్(పాము), స్లెండర్ కోరల్ స్నేక్ (పాము), ఫ్రీనికస్ ఆంధ్రాయెన్సిస్(సాలీడు), పోయిసిలోథీరియా నల్లమలైయెన్సిస్(సాలీడు), సిరాప్టిరస్ లాటిప్స్ (కీటకాలు), డారిస్తీన్స్ రోస్ట్రాటస్(గొల్లభామ), శ్రీలంకన్ ఫ్లైయింగ్ స్నేక్, టు స్పాటెడ్‌బార్బ్ అనే అరుదైన చేప, నీటి పిల్లులు, కొండ గొర్రెలు ముఖ్యమైనవి. నల్లమలలో మొత్తం సుమారు 55 క్షీరద జాతులు,200 పైగా పక్షుల రకాలు, 18 రకాల ఉభయచర జీవులు, సరీసృపాలు, లక్షకు పైగా కీటక జాతులు ఉన్నాయి.ఇంతటి సుందరమైన నల్లమలలో విహరించి సందర్శకులకు అడవుల ప్రాముఖ్యత పర్యావరణ పరిరక్షణ గురించి తెలుసుకోవడం తో పాటు వారికి వినోదం , విజ్ఞానం కూడా అందించాలనే లక్ష్యంతో అటవీ శాఖ, ఆంధ్రప్రదేశ్ ఎకో టూరిజం సంయుక్తంగా ఏర్పాటు చేసిందే తుమ్మలబయలు లోని జంగిల్ సఫారీ. జులై ఆగస్ట్ నెలలు మినహా మిగతా రోజులలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సఫారీ అందుబాటులో ఉంటుంది. ఒకేసారి ఆరుగురిని వాహనంలో తీసుకెళ్తారు. ఆరుగురికి కలిపి ప్యాకేజీ ధర రూ.2400గా ఉంది. సందర్శకులు ఆన్ లైన్ లో గానీ,ఆఫ్ లైన్ లో గానీ టికెట్లు పొందవచ్చు.

జులై ఆగస్ట్ నెలలు మినహా మిగతా రోజులలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సఫారీ అందుబాటులో ఉంటుంది. ఒకేసారి ఆరుగురిని వాహనంలో తీసుకెళ్తారు.నల్లమల లో జంగిల్ సఫారి.అడవులు,అడవి జంతువుల గురించి వినడమే తప్ప ప్రత్యక్షంగా చూడాలని కలలు కనే వారి కోసం ఏ.పి ఫారెస్ట్ అండ్ ఏ.పి ఎకో టూరిజం శాఖలు సంయుక్తంగా దోర్నాల-శ్రీశైలం రోడ్డులోని తుమ్మలబయలు వద్ద జంగిల్ సఫారీని ప్రారంభించింది.

రెండు గంటల పాటు సాగే ఈ సఫారీలో ఎన్నో మధురస్మృతులు మీ సొంతం చేసుకోవచ్చు.పెద్ద పులి మీ ప్రక్కనుండే వెళ్ళొచ్చు, చిరుత పులి మీ వాహనం పై దూకవచ్చు, ఎలుగు బంటి వెక్కిరించవచ్చు,మూషిక జింక మురిపించవచ్చు. అంతటి అద్భుత అవకాశాన్ని మీకు కల్పిస్తుంది తుమ్మలబయలు లోని నల్లమల అడవులు జీవవైవిధ్యానికి చిరునామ. ఎత్తైన కొండలు, పాతాళాన్ని తలపించే లోయలు ,మహావృక్షాలు, ఔషద మొక్కలు,పచ్చికబయళ్ళు, పారే శెలయేళ్ళు, వన్యప్రాణులు, కరమృగాలు, పక్షులు ,కీటకాల తో పాటు వేలాది జీవజాతులతో అలరారే అందమైన అడవి.

## మెదక్ కోట చరిత్ర ప్రసిద్ధమైనవి



మెదక్ కోట ఒక వారసత్వ నిర్మాణం మరియు మెదక్ పట్టణం యొక్క ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణ. ఈ కోట తెలంగాణ ప్రాంతంలో చారిత్రక మరియు నిర్మాణ ప్రాముఖ్యతను కలిగి ఉంది. మెదక్ కోట ఒక కొండ పైభాగంలో గూడు కట్టుకునే భారీ నిర్మాణం.ఈ అపారమైన కోట సుమారు 800 సంవత్సరాల క్రితం మెదక్ లో నిర్మించబడింది, ఇది అప్పటి జిల్లాకు ప్రధాన కార్యాలయంగా ఉంది. ఈ కోట దాని విలక్షణ నిర్మాణంతో ఒకరి దృష్టిని కలిగి ఉంది .12 వ శతాబ్దంలో కాకతీయ పాలకుడు ప్రతాపా రుద్ర హయాంలో ఈ కోట నిర్మించబడింది మరియు దీనిని మొదట తెలుగులో 'మెతుకుదుర్గం' అని పిలిచేవారు. ఇది కాకతీయులకు మరియు తరువాత కుతుబ్ షాహిలకు కమాండ్ పోస్టుగా పనిచేసింది. ఈ కోటలో కుతుబ్ షాహిస్ నిర్మించిన ప్రాంగణంలో 17 వ శతాబ్దపు మసీదు, అలాగే ధాన్యాగారాలు ఉన్నాయి.

### ముఖ్యాంశాలు

మీరు ఈ అందమైన కోట పైభాగానికి చేరుకోవాలనుకుంటే, 500 కంటే ఎక్కువ మెట్లు మీ కోసం ఎదురుచూస్తున్నందున మీరు మీ శక్తిని పెంచుకోవాలి. ఇది భూమట్టం నుండి సుమారు 90 మీటర్ల ఎత్తులో మరియు కొండ ప్రాంతంలో 100 ఎకరాలలో విస్తరించి ఉంది.మెదక్ కోటలో మూడు ప్రధాన ద్వారాలు ఉన్నాయి, అవి "ప్రథమ ద్వారం", "సింహా ద్వారం", ఈ ప్రవేశ ద్వారాల పైభాగంలో రెండు స్నార్లింగ్ సింహాలను కలిగి ఉంది, అయితే "గజద్వరం" లేదా ఎలిఫెంట్స్ ప్రవేశంలో రెండు ఏనుగులు గంభీరంగా ఇంటర్‌లాక్ చేయబడిన శిల్పం ఉన్నాయి.

ప్రధాన ద్వారం గొప్ప పాలకుడు శ్రీకృష్ణ దేవరాయ నిర్మించిన విజయనగర సామ్రాజ్యం యొక్క చిహ్నం అయిన డబుల్ హెడ్ "గండభేరుండం" ను కలిగి ఉంది. ఇక్కడ, ఒక 17 వ శతాబ్దపు ఫిరంగిని గుర్తించవచ్చు, ఇది 3.2 మీటర్ల పొడవు, దానిపై త్రిశూలం చెక్కబడి ఉంటుంది.ఈ కోట సహజ స్థలాకృతిని ఉపయోగించుకుంటుంది, ఎందుకంటే రాతి ఉపరితలం సహజ రక్షణను అందిస్తుంది. పురాతన మెదక్ కోటలో ఒక చిన్న సరస్సు, బారక్(సిపాయిలు ఉండే శాల)మరియు గిడ్డంగి కూడా ఉన్నాయి.

### ఎలా చేరుకోవాలి

మెదక్ కోట మెదక్ పట్టణంలో ఉంది, ఇది హైదరాబాద్ నుండి రహదారి ద్వారా చేరుకోవచ్చు, ఇది దాదాపు 96 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది హైదరాబాద్ నగరం నుండి ఒకటిన్నర గంటల ప్రయాణంలో చేరుకోవచ్చు.

### ఎక్కడ ఉండాలి

మెదక్ వద్ద హరితా వసతి గదులు మెదక్ కోట గోడలకు దగ్గరగా నిర్మించబడ్డాయి, అద్భుతమైన వారసత్వ నేపథ్యం మధ్య అసమానమైన వాతావరణాన్ని అందిస్తున్నాయి. ఇక్కడ చక్కగా నిర్వహించబడుతున్న హరితా హెరిటేజ్ హోటల్ సూట్లు వసతి కోసం ఈ హోటల్‌ను ఎంచుకునే పర్యాటకులకు గరిష్ట సౌకర్యాన్ని అందిస్తాయి.

# హనీమూన్‌కు వెళ్లాలనుకుంటే.. ఈ అందమైన దేశాలున్నాయి కదా..!









కొత్తగా పెళ్లైన జంటలు సమ్మర్లో హనీమూన్ వెళ్లాలనుకుంటున్నారా? విదేశాల్లో విహరించాలని ప్లాన్ చేస్తున్నారా.. అయితే ప్రపంచంలోనే ఈ సుందర ప్రదేశాల్లో మీకు నచ్చిన వాటిని సెలెక్ట్ చేసుకోండి.. మీ పార్ట్నర్‌తో రిలేషన్‌ను మరింత స్ట్రాంగ్‌గా మార్చుకోండి..

వేసవిలో హనీమూన్‌కు వెళ్లాలనుకుంటే.. ఈ అందమైన దేశాలున్నాయి కదా..!

నూతన వధూవరులు లేదా జంటలు వేసవిలో విదేశీ టూర్ ప్లాన్ చేస్తున్నట్లయితే ఇక్కడ పేర్కొన్న దేశాలను ఒకసారి పరిశీలించండి. ఈ దేశాల్లో మీ ఏకాంతానికి లోటుండదు. అలాగే అవి మీ ప్రియమైనవారితో పాటు మిమ్మల్నీ మంత్రముగ్ధులను చేస్తాయనడంలో సందేహం లేదు. అక్కడి సందర్శనా స్థలాలు, ఉత్కంఠభరితమైన సహజ దృశ్యాలు, రోమన్ ఆర్కిటెక్చర్, శృంగారభరితమైన ప్రదేశాలు మిమ్మల్ని మరింత రెచ్చగొడతాయి. ఆ దేశాలేవో ఇక్కడ చూద్దాంపదండి.

ఇటలీ..ప్రపంచంలోని అత్యంత శృంగారభరితమైన గమ్యస్థానాల్లో ఇటలీ ఒకటి. ఇది ఐరోపాలోని అద్భుతమైన దేశం కూడా. ఇది నూతన జంటల ఏకాంతానికి తగిన ప్రదేశంగా చెప్పవచ్చు. ఇటలీలోని వెనిస్, మిలన్, ఫ్లోరెన్స్ వంటి అద్భుతమైన నగరాలు శృంగారభరితమైన గమ్యస్థానాలను కలిగి ఉంది.

మీరు భారతదేశం వెలుపల హనీమూన్ గురించి ఆలోచిస్తుంటే తప్పకుండా ఇటలీని ఎంచుకోవచ్చు. అలాగే, మే నుండి సెప్టెంబర్ వరకు ఇటలీని సందర్శించడానికి ఉత్తమ సమయం. దిల్లీ లేదా ముంబై నుండి ఇటలీకి నేరుగా వెళ్లొచ్చు.

గ్రీస్..గ్రీస్..గ్రీస్‌లో సుమారు 6 వేల వరకు అద్భుతమైన దీవులు ఉన్నాయి. వాటిల్లో 227 మాత్రమే నివాసయోగ్యమైనవి. అక్కడి క్రిస్టల్ క్లియర్ బీచ్‌లు, ఎత్తైన పర్వతాలు, బహుసుందరమైన రిసార్టులు, పురాతన శిథిలాలు తప్పకుండా ఆకట్టుకుంటాయి.

దీంతో ఈ ప్రదేశం కొత్త దంపతులకు విహరించడానికి చెప్పుకోదగ్గ విధంగా ఉంటుంది. ఇక్కడ ప్రైవసీ కోరుకునేవారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఇది కూడా మే నుండి సెప్టెంబర్ వరకు సందర్శించడానికి ఉత్తమంగా ఉంటుంది. అక్కడ ఏథెన్స్, పార్థినాన్, మెటియోరా, మ్యూజియాలు, ప్లాకా, టెంపుల్ ఆఫ్ హెఫెస్టస్ ప్రధాన ఆకర్షణలు.

### స్పెయిన్..

స్పెయిన్..స్పెయిన్ అన్యదేశ బీచ్‌లు, మంచు పర్వతాలు, ఆహ్లాదకరమైన రాత్రులకు ప్రసిద్ధి చెందింది. అక్కడ అనేక సందర్శనీయ ప్రదేశాలను చూడొచ్చు. స్పెయిన్‌లో మీ ప్రియమైనవారితో కలిసి లగ్జరీ హోటళ్లు లేదా రిసార్ట్‌ల్లో విడిది చేస్తే జీవితాంతం గుర్తుండిపోయే మధురక్షణాలు సొంతం చేసుకోవచ్చు. అవి జంటల విడిదికి సరైనవి. స్పెయిన్‌లోని ప్రతి టూరిస్ట్ స్పాట్ అద్భుతమైన డిజైన్, ఆర్కిటెక్చర్‌లు కలిగి ఉంటాయి. ఇది మే నుండి జూలై వరకు సందర్శించవచ్చు. అక్కడ టెనెరిఫే, కానరీ ఐలాండ్, మాడ్రిడ్, టోలెడో, కోస్టా గలిసియా, అలికాంటే ప్రధాన ఆకర్షణలుగా ఉన్నాయి. వాటిని తప్పక సందర్శించండి. (

### స్విట్జర్లాండ్..

స్విట్జర్లాండ్..ప్రపంచంలోని అత్యంత ఆకర్షణీయమైన విదేశీ గమ్యస్థానాల్లో స్విట్జర్లాండ్ ముందువరుసలో ఉంటుంది. అది అద్భుతమైన ప్రకృతి దృశ్యాలకు, మైమరపించే హిమాలయ పర్వతాలకు ప్రసిద్ధి చెందింది. దీంతో ఇక్కడ హనీమూన్ చేసుకోవాలనుకునే జంటలు చాలా మంది ఉంటారు. అలాగే స్విట్జర్లాండ్ అద్భుతమైన సాహసయాత్రలకు కూడా పేరుగాంచింది. అక్కడ ట్రెక్కింగ్, మౌంటెనింగ్, బైకింగ్ వంటి సాహసాలు చేయొచ్చు.ఇది జూన్ నుండి సెప్టెంబర్ వరకు గొప్ప వీక్షణలను కలిగి ఉంటుంది. చూడాల్సినవాటిల్లో లూసర్న్ మ్యూజిక్ ఫెస్టివల్, జెనీవా, జ్యూరిచ్, లౌసాన్‌ను అస్సలు మిస్ చేసుకోవద్దు.

### లండన్..

లండన్..ఇంగ్లండ్ రాజధాని లండన్ కొత్త దంపతులకే కాకుండా ఎవరికైనా ఇట్టే నచ్చుతుంది. ఈ నగరం ప్రధానంగా అనేక రోమన్ శైలి భవనాలను కలిగి ఉండటంతో చూడముచ్చటగా ఉంటుంది. ఇది ఏటా 15.3 మిలియన్ల అంతర్జాతీయ సందర్శకులను ఆకర్షిస్తుంది. దీంతో ఇది విదేశీ గమ్యస్థానాల్లో ఎలా ఉంటుందో మీరే అర్థం చేసుకోవచ్చు. లండన్‌ను సందర్శించడానికి మే నుండి అక్టోబర్ వరకు బాగుంటుంది. లండన్‌ను సందర్శించినప్పుడు లండన్ ఐ, టవర్ ఆఫ్ లండన్, బ్రిటిష్ మ్యూజియం, క్రిస్టల్ పార్క్, గోల్డర్స్ హిల్స్ పార్క్ వంటివి చూసి తీరాల్సిందే. ఇవన్నీ కొత్త జంటలకు మంచి వెకేషన్ అందించడమే కాకుండా వారు ఏకాంతంగా గడపడానికి గొప్ప పర్యాటక ప్రదేశాలుగా నిలుస్తాయి